APMUL003-48/01/1/2006-TC

1. మానవులారా ! అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. కనుక ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసగించరాదు. (35-5)

2. మీరు ప్రాపంచిక జీవితానికే ప్రాధాన్యతనిస్తున్నారు. కాని పరలోకం ఎంతో శ్రేష్టమైనది మరియు శాశ్వతమైనదీను. (87-16,17)

3. ఈ ప్రాపంచిక జీవితం ఒక ఆట, వినోదం తప్ప మరేమీ కాదు. అసలు జీవితం పరలోక గృహమే, ఈ యదార్థం వారు గ్రహించి ఉంటే ఎంతో బాగుండేది ? (29-64)

4. ఇహలోకం కోరుకునే వారికి మేము వారి కొరకు తలచిన దాన్నే ఇచ్చివేస్తాము, తరువాత అతనికి నరకం వ్రాసి పేడతాము. చివరికి నిరాశా నిస్పృహలతో కృంగిపోయి నరకంలో కాలి మాడుతూ ఉంటాడు. (17-18)

5. ఇహలోకంలో అందుడై జీవితం గడిపినవాడు పరలోకంలోకూడ అంధుడు గానే ఉంటాడు. (17-72)

**Contact Address :-**

**FIKRE AQIRATH**

**(TELUGU MONTLY)**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

Rs.10/-

K2224/PRESS 5B/105/06-07

సంచిక నెం: 1

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

Reg. No. 2164

**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు**

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

సంచిక నెం. 1

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

Reg. No. 2164

**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు**

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

---

Contact Address :
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

# ★ఇదార ఫిక్రె ఆఖిరత్ పరిచయం★

وَمَا هٰذِهِ الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا لَهْوٌ وَّلَعِبٌ ۭ وَاِنَّ الدَّارَ الْاٰخِرَةَ
لَهِىَ الْحَيَوَانُ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿٦٤﴾

అసలు జీవిత గృహం పరలోక గృహమే, వారు ఈ
విషయం తెలుసుకొని ఉంటే ఎంతో బాగుండేది. (అల్ అన్ కబూత్-64)

ఇదార ఫిక్రె ఆఖిరత్ సంస్థ 1992లో స్థాపించబడింది. గత రెండు దశాబ్దాలుగా ఇస్లామీయ సందేశ ప్రచారంలో కృషి చేస్తున్న సంస్థ ఇది. ముహమ్మద్ హారూన్ అన్సారి (సలీమ్) గారు ఈ సంస్థకు అధ్యక్షులు. మరియు మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సంస్థ కేవలం మానవులకు వాస్తవాలను తెలపటానికే స్థాపించ బడింది. దీని కార్యాలన్నీ ఖుర్ఆన్ మరియు హదీసుల వెలుగులోనే జరుగుతాయి. ఇంకా ఇస్లాం మరియు ముస్లిములపై ఉన్న అనుమానాలను, అపోహలను తొలగించటానికి ఇదారె ఫిక్రె ఆఖిరత్ సంస్థ నడుం బిగించింది.

అన్నిటికంటే ముఖ్యమైన మరియు సంతోషకరమైన విషయం ఏమిటంటే, ఒక సామాన్య వ్యక్తి ఖుర్ఆన్ గ్రంథం కొని చదవడం చాలా భారంగా ఉంటుంది. అందువల్ల ఇదారె ఫిక్రె ఆఖిరత్ ఖుర్ఆన్ భాగాలను వేర్వేరుగా ప్రచురించి విడుదల చేస్తుంది.

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి. అంతేకాక వీటిని చాలా తక్కువ ధరకే విక్రయించడం జరుగుతుంది. దీనివల్ల ప్రతి ఒక్కరు వీటిని కొనగలరు, చదివి అర్థం చేసుకొనగలరు.

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఖుర్ఆన్ భాగాలను తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు, హిందీ, కన్నడ మొదలైన 5 భాషలలో ప్రచురించడం జరుగుతుంది.

సందేశ ప్రచార అనుభవం గల మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు ఖుర్ఆన్ మరియు హదీసుల వెలుగులో ఉన్న వ్యాఖ్యానాలను ఒక చోట చేరుస్తూ ప్రధాన పాత్ర వహిస్తున్నారు.

ధార్మిక పండితులు, ఉపన్యాసకులు, అనువాదకులు మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ గారు తెలుగులో సేవలందిస్తూ కీలక పాత్ర వహిస్తున్నారు. చివరగా అల్లాహ్ (త) మనందరికీ రుజుమార్గ భాగ్యం, ఉత్తమ ప్రతిఫలం ప్రసాదించుగాక! ఆమీన్

---

Contact Address :

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyd - 8, A.P.

**Phone : 94407 24403**

# దేవుడు ఒక్కడే

ప్రపంచంలో ఎంతచిన్న కార్యమైనా, ఎంతపెద్ద కార్యమైనా, అది నెరవేరడానికి బాధ్యతగల నిర్వాహకుడు ఒక్కడే ఉండాలి. అప్పుడు గాని అది సవ్యంగానూ, సక్రమంగానూ నెరవేరజాలదు. ఒక పాఠశాలకు ఒక్క హెడ్‌మాష్టరు మాత్రమే ఉండాలి, ఒక కార్యాలయానికి ఒక్క అధికారి మాత్రమే ఉండాలి అప్పుడే కార్యక్రమాలు సవ్యంగా నడుస్తాయి. మానవజీవితంలో ఇలాంటి అనుభవాలు ఎన్నో ఉన్నాయి. కార్యభారం ఒకరికి మించి ఎక్కువ మంది నెరవేర్చితే ఆ కార్యం దుర్వవస్థకు గురవుతుంది భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. ఇంతపెద్ద విశ్వంలోని వ్యవస్థ అంతా సక్రమంగా, సురక్షితంగా ఉందంటే దాని అర్థం ఒకే ఒక్క నిర్వాహకశక్తి పని చేస్తుందన్న మాట. విశ్వవవస్థా రంగమంతా సర్వాధికారాలు గల శక్తిచేతుల్లో ఇమిడి ఉంది దీనికి భిన్నంగా ఉండటం అనేది అసాధ్యం.

ఇది ఎంతసామాన్య విషయం అంటే ఏమాంత్రం జ్ఞానం ఉన్నా దీన్ని అంగీకరించక తప్పదు. మీచుట్టూ ఉన్న ప్రపంచాన్ని కొంచెం పరిశీలిస్తే మీకే తెలుస్తుంది. ఈ విశ్వంలో విశాలమైన లెక్కలేనన్నిన క్షత్రాలు, సూర్యుడు, చంద్రుడు, భూమి మొదలైనవి తమ కక్ష్యలో తిరుగుతూ ఉన్నాయి. వాటి నిర్ణీతసమయం, నిర్ణీత కక్ష్య, వాటి నిర్ణీతవేగం మొదలైనవి మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఇవన్ని తమ సమయాన్ని, తమ కక్ష్యను, తమ దిశను ఏమాత్రం అధిగమించటం లేదు. విశ్వంలోని ప్రతివస్తువూ ఒక నియమావళిలో బంధించబడిఉంది. ఇవన్ని ఒక్క సెకెను కాలానికైనా తమ బాధ్యతను విస్మరిస్తే విశ్వవ్యవస్థ అంతా చిన్నా భిన్నమై పోతుంది. మనము నివసిస్తున్న భూమివైపు కాస్త దృష్టి సారించి చూడండి భూమిలోపల, భూమిపై ఉన్న సృష్టితాలన్ని అంటే జీవులు, నిర్జీవులు అన్నీ కొన్ని నిబంధనలకు లోబడి ఉన్నాయి. అవి పడిపోకుండా భూమ్యాకర్షణశక్తి తన వైపు లాగుతుంది మానవుల్లో ఒక వ్యవస్థ జంతువులో ఒక వ్యవస్థ, కీటకాల్లో ఒక వ్యవస్థ, పక్షుల్లో ఒక వ్యవస్థ ఉంది ఈవ్యవస్థల్లో ఏమాత్రం హెచ్చుతగ్గులు ఏర్పడినా ఆప్రాణి సురక్షితంగా ఉండజాలదు.

మానవుడు ఉపయోగించే గాలి, నీరు, ఆహారం మొదలైన వాటిలో ప్రతి దానికి ఒకవ్యవస్థ అంటూ ఒకటి ఉంది వ్యవసాయం దగ్గరనుండి కర్మాగారం వరకు పసివాడి దగ్గరి నుండి ముసలివాడి వరకు, మొక్కలదగ్గర నుండి వృక్షాలవరకు వాటి వ్యవస్థల పాత్ర చాలా ప్రధాన మైనది వీటిలో ప్రతీది పరస్పర సంబంధాలు కలిగి ఉన్నాయి. నేను మీ ముందుంచిన విషయాల్లో అసత్యమైనదిగానీ, అవాస్తవంగానీ ఏదైనా ఉందా? మీ సమాధానం లేదు అనే వస్తుంది. వేలసంవత్సరాల నుండి మానవులు పుడుతూ ఉన్నారు, చెట్లూ మొలుస్తునే ఉన్నాయి. మరి వీటన్నిటికీ కారణం ఏమిటి? వీటన్నిటికి బాధ్యులెవరు? దీనికి ఈ విశ్వానికి ఏకైక సృష్టికర్త ఉన్నాడనీ, ఆయన ఆజ్ఞల ప్రకారమే సమస్తం నడుస్తుందనీ మీ ఆంతర్యం సమాధానం ఇస్తుంది. ఆయనే సృష్టికర్త, ఆయనే ప్రభువు, ఆయనే పోషకుడు, ఆయనే ఆరాధ్యుడు ఆయనే నిర్వాహకుడు, ఆయనే రక్షకుడు, ఆయనే ఆహారప్రాదాత.

# ఇస్లామ్

ఇస్లాం నిర్వచనం ప్రకారం మనిషి దేవుని అభీష్టానికి అనుగుణంగా ఏకదైవారాధనకు కట్టుబడి ఉండాలి. అంకితభావంతో దేవుని పట్ల విధేయత చూపాలి. బహుదైవారాధనకు, బహుదైవారాధకులకు దూరంగా ఉండాలి. ఇస్లాం ధర్మానికి ఐదు మూలస్తంభాలున్నాయి. అవి : 1, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రవక్త అని సాక్ష్యమివ్వడం. 2, నమాజు స్థాపించడం. 3, జకాత్ చెల్లించడం. 4, పవిత్ర రమజాన్ మాసంలో ఉపవాస వ్రతం పాటించడం. స్తోమత కలిగిన వారు దైవగృహం( కాబా) ను సందర్శించడం.

# ఏకదైవారాధన గొప్పతనం

కేవలం ఏకదైవారాధనను మాత్రమే దేవుడు స్వీకరిస్తాడు ప్రళయదినాన ఏకదైవారాధకుల పాపాలకు సంబంధించిన వ్యవహారాన్ని స్వయంగా దేవుడే చూస్తాడు.

దివ్యఖుర్‌అన్‌లో అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు. ''అల్లాహ్ క్షమించనిది కేవలం షిర్క్ మాత్రమే అది తప్ప ఏ పాపాన్ని ఆయినా అయన తాను ఇష్టపడిన వారి కొరకు క్షమిస్తాడు.

(అన్‌నిసా - 48)

ఏకదైవారాధకులు తమ పాపాల కారణంగా నరకంలో శాశ్వతంగా ఉండడం అన్నది జరగదు. (పాపాల శిక్షను అనుభవించి స్వర్గానికి వెళ్తారు) ఏకదైవారాధనకు తూ.చ. తప్పకుండా, సరయిన విధంగా కట్టుబడిన వ్యక్తికి నరకం నిషేధించబడింది. లెక్కలు లేకుండా, శిక్ష లేకుండా అతను స్వర్గంలో ప్రవేశిస్తాడు. ఏకదైవారాధకులకు మాత్రమే సిఫారసు చేసే అవకాశం లభిస్తుంది. ఈ అనుమతి రెండు షరతులతో లభిస్తుంది. అవి : 1, దేవుడు సిఫారసు చేసే అనుమతి చేసే అనుమతి ఇచ్చినపుడు. 2, ఎవరికొరకు సిఫారసు చేయబడుతుందో వారి పట్ల దేవుడు సంతోషం వ్యక్తం చేసినపుడు మాత్రమే ఈ అనుమతి లభిస్తుంది.

దేవుడు ఏకదైవారాధకులను మాత్రమే కాపాడుతాడు. దివ్యఖుర్అన్‌లో ఈవిషయం ఇలా ప్రస్తావిండం జరిగింది. ''నిస్సందేహంగా అల్లాహ్ విశ్వసించినవారిని కాపాడుతాడు'' (అల్‌హజ్ 38) ''అల్లాహ్''తన దాసుని (రక్షించడానికి) సరిపోడా'' (జుమర్ - 36).

భూమిలో ఏకదైవారాధకులకు మాత్రమే ఆధిపత్యం, ప్రాతినిధ్యం లభిస్తుంది. దివ్యఖుర్అన్‌లో అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు. ''మీలో విశ్వసించి మంచివసులు చేసేవారికి అల్లాహ్ చేసిన వాగ్దానమేమిటంటే. అయన వారిని, వారికి పూర్వం గతించిన ప్రజలను చేసిన విధంగా, భూమిపై ప్రతినిధులుగా చేస్తాడు. అల్లాహ్ వారి కొరకు అంగీకరించిన వారి ధర్మాన్ని వారి కొరకు పటిష్టమైన పునాదులపై స్థాపిస్తాడు. వారి భయస్థితిని శాంతిభద్రతలతో కూడిన స్థితిగా మారుస్తాడు. కనుక వారు నాకు దాస్యం చేయాలి ఎవరినీ నాకు భాగస్వాములుగా చేయకూడదు. దాని తరువాత ఎవరైనా అవిశ్వాసానికి పాల్పడితే, అటువంటి వారే హద్దులు మీరిన వారు (అన్‌నూర్ - 55)

## ఆరాధన

దేవునికి ఇష్టమైన వచనాలు పలుకడాన్ని, దేవునికి ఇష్టమైన పనులు చేయడాన్ని ఆరాధన అంటారు ఆరాధన అన్నది రెండు విషయాలపై ఆధారపడి ఉంది. 1, ధర్మానికి సంబంధించిన ఆచరణలన్నీ కేవలం దేవుని ప్రీతికొరకు మాత్రమే చేయాలి. అంటే నిర్మలమైన మనస్సుతో ఆచరించాలి. 2, ప్రవక్త ముహమ్మద్ (స) సాంప్రదాయాన్ని తూ.చ. తప్పకుండా ఆచరించాలి.

## లాయిలాహఇల్లల్లాహ్

లా ఇలాహ ఇల్లల్లాహు. అంటే అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడు. ఇది విశ్వాస పచనం. అంటే ''కలిమయే తౌహీద్.'' ఇందులో రెండు భాగాలున్నాయి. ఒకటి, తిరస్కారానికి సంబంధించినది. అంటే ఒకే ఒక్క దేవుని తప్ప ఇతర మిధ్యా దైవాలన్నింటిని తిరస్కరించడం. రెండు, అమోదానికి సంబంధించినది. ఇల్లల్లాహు అంటే అల్లాహ్ మాత్రమే అన్ని విధాల అరాధనలకు అర్హుడని, అయనకు ఎవ్వరూ సాటిలేరని అంగీకరించడం. లాఇలాహ ఇల్లల్లాహ్ - అల్లాహ్ తప్ప దేవుడు ఎవరూ లేరన్న విశ్వాసానికి సంబంధించి ఏడు నిబంధనలున్నాయి. అవి : 1, జ్ఞానం, 2, నమ్మకం. 3, చిత్తశుద్ధి. 4, సత్యసంధత. 5, ప్రేమ. 6, విధేయత 7, స్వీకరించడం.



**తౌహీద్ అంటే అర్థము :-** ఒక వస్తువును గురించి అది ఒక్కటే అని తెలుసుకోవటం. ఇస్లామ్‌లో దీని అర్థం వాస్తవ ఆరాధ్యుడ్నే ఆరాధించటం మరియు ఉనికిలో, గుణగణాల్లో, చేతల్లో ఆయన ఒక్కడే అని విశ్వసించడం.

**తౌహీద్ రకాలు:-** తౌహీద్‌లో మూడు రకాలున్నాయి. 1) తౌహీదె రుబూబియత్ 2) తౌహీదె అస్మావసిఫాత్, 3) తౌహీదె ఉలూహియత్,

**1. తౌహీదె రుబూబియత్ (అల్లాహ్‌నే ప్రభువుగా స్వీకరించడం) :**

అంటే అల్లాహ్ మాత్రమే ఏకైక ప్రభువు, అయన ఒక్కడే, ఒంటరిగా సమస్తం నిర్వహిస్తున్నాడు. అంటే సృష్టించడమూ, ఉపాధికల్పించడమూ, జీవన్మరణాలను ప్రసాదించడమూ అన్నీ ఆయన చేతుల్లోనే ఉన్నాయి. సృష్టిలో ప్రభువు ఆయన ఒక్కడే. ఆయనే యజమాని. ఆయన అన్ని విషయాలపై ఆధిపత్యం కలవాడు.

خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ
يُكَوِّرُ الَّيْلَ عَلَى النَّهَارِ وَيُكَوِّرُ النَّهَارَ عَلَى الَّيْلِ وَسَخَّرَ الشَّمْسَ
وَالْقَمَرَ ۗ كُلٌّ يَّجْرِيْ لِاَجَلٍ مُّسَمًّى ۗ اَلَا هُوَ الْعَزِيْزُ الْغَفَّارُ ۝٥

1. ఆయన ఆకాశాలనూ, భూమినీ సత్యంతో సృష్టించాడు. ఆయనే పగటిని రేయితోనూ, రేయిని పగటితోనూ చుట్టివేస్తాడు ఆయనే సూర్యుణ్ణి, చంద్రుణ్ణి నియమబద్ధులుగా చేసి ఉంచాడు వాటిలో ప్రతి ఒక్కటీ ఒక నిర్ణీతకాలం వరకు సంచరిస్తూ ఉంటుంది. తెలుసుకోండి ఆయనే మహాశక్తి మంతుడు మరియు మన్నించేవాడూను. (అజ్జుమర్ - 5)

ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ لَهُ الْمُلْكُ ۗ وَالَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِهٖ مَا
يَمْلِكُوْنَ مِنْ قِطْمِيْرٍ ۝١٣

2. ఆ అల్లాహ్‌యే మీప్రభువు. సామ్రాజ్యాధికారం ఆయనదే ఆయన్ను కాదని మీరు పిలిచే ఇతరులు కనీసం ఒక గడ్డి పోచకు కూడా యజమానులు కారు. (ఫాతిర్ - 13)

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ
وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ لَيَقُولُنَّ اللَّهُ

3. భూమినీ, ఆకాశాలనూ ఎవరు సృష్టించారు. చంద్రుణ్ణి, సూర్యుణ్ణి ఎవరు అదుపులో ఉంచారు, అని నీవు వారిని ప్రశ్నిస్తే, వారు ''అల్లాహ్'' అని సమాధానం ఇస్తారు. (అల్ అన్ కబూత్ - 61)

إِنَّ رَبَّكُمُ اللَّهُ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَ
الْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوَىٰ عَلَى الْعَرْشِ

4. వాస్తవంగా మీ ప్రభువు అల్లాహ్‌యే. ఆయన ఆకాశాలనూ, భూమినీ ఆరు దినాలలో సృష్టించాడు. తరువాత తన రాజ్య పీఠాన్ని అలంకరించాడు. (అల్ ఆరాఫ్ - 54)

اللَّهُ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ وَأَنزَلَ
مِنَ السَّمَاءِ مَاءً فَأَخْرَجَ بِهِ مِنَ الثَّمَرَاتِ رِزْقًا لَّكُمْ

5. భూమినీ, ఆకాశాలనూ పుట్టించిన వాడూ, ఆకాశం నుండి నీళ్ళను కురిపించిన వాడూ, దాని ద్వారా మీ ఆహారం కొరకు రకరకాల ఫలాలను సృష్టించిన వాడూ ఆయనే. (ఇబ్రాహీమ్ - 32)

وَسَخَّرَ لَكُم مَّا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ جَمِيعًا مِّنْهُ

6. భూమిలోనూ, ఆకాశాలలోనూ, సకల వస్తువులనూ ఆయనే మీకు వశపరిచాడు. (అల్ జాసియహ్ - 13)

أَلَمْ تَرَوْا أَنَّ اللَّهَ سَخَّرَ لَكُم مَّا فِي السَّمَاوَاتِ وَمَا
فِي الْأَرْضِ وَأَسْبَغَ عَلَيْكُمْ نِعَمَهُ ظَاهِرَةً وَبَاطِنَةً

7. భూమిలోనూ, ఆకాశాలలోనూ ఉన్న సకల వస్తువులను అల్లాహ్ మీకు వశపరిచిన విషయాన్నీ, తన గోచర, అగోచర అనుగ్రహాలనూ మీకు ప్రసాదించిన విషయం మీరు చూడటం లేదా? (లుఖ్మాన్ - 20)



وَهُوَ الَّذِي مَدَّ الْأَرْضَ وَجَعَلَ فِيهَا
رَوَاسِيَ وَأَنْهَارًا ۖ وَمِن كُلِّ الثَّمَرَاتِ جَعَلَ فِيهَا زَوْجَيْنِ اثْنَيْنِ

8. ఆయనే భూమిని విశాలంగా పరిచాడు. అందులో పర్వతాలను మేకులవలె పాతిపెట్టినవాడు నదులను ప్రవహింపజేసినవాడు, ఆయనే అన్ని రకాల పండ్ల జతలను పండించినవాడు. (అర్రఅద్ - 3)

وَمِنْ آيَاتِهِ خَلْقُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَاخْتِلَافُ أَلْسِنَتِكُمْ
وَأَلْوَانِكُمْ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّلْعَالِمِينَ ﴿٢٢﴾ وَمِنْ آيَاتِهِ
مَنَامُكُم بِاللَّيْلِ وَالنَّهَارِ وَابْتِغَاؤُكُم مِّن فَضْلِهِ ۚ إِنَّ فِي
ذَٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يَسْمَعُونَ ﴿٢٣﴾

9. ఆకాశాలనూ, భూమినీ సృష్టించటమూ, మీ వివిధ భాషలు, రంగులూ అన్నీ ఆయన సూచనలే. నిస్సందేహంగా జ్ఞానవంతులకు ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి. రాత్రి మీరు నిద్రపోవటమూ, పగలు మీరు ఆహారాన్ని అన్వేషించటమూ ఆయన సూచనలే. శ్రద్ధగా వినే వారికి ఇందులో చాలా సూచనలు ఉన్నాయి. (అర్రూమ్ - 22, 23)

إِنَّ الَّذِينَ تَدْعُونَ مِن دُونِ اللَّهِ
عِبَادٌ أَمْثَالُكُمْ ۖ فَادْعُوهُمْ فَلْيَسْتَجِيبُوا لَكُمْ إِن كُنتُمْ
صَادِقِينَ ﴿١٩٤﴾

10. అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్న వారు మీలాంటి దాసులే. మీరు వారిని ప్రార్థించి చూడండి. వారిపట్ల మీకున్న భావాలు నిజమే అయితే మీ మొరలకు వారు సమాధానం ఇవ్వాలి. (అల్ ఆరాఫ్ - 194)

2) <u>తౌహీదె ఉలూహియత్ :-</u> ప్రతియుగంలో మానవుల్లోని చాలా మంది విశ్వసృష్టికర్తను తమవంటి గుణగణాలు గల వ్యక్తిగా భావిస్తూ వస్తున్నారు. వారు తమ అభిప్రాయం ప్రకారం ఆయనకు భార్యాబిడ్డలను కల్పించారు. ఈ విధంగా ఆరాధ్యుల ఒక జట్టు తయారై పోయింది. ప్రాచీన యూనాన్‌లో ఆరాధ్యులు చాలా అధికసంఖ్యలో ఉండేవారు. బాబుల్, ఈజిప్టు మరియు ఇండియాలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉండేది ఇక్కడ దేవతల, దేవీల సంఖ్య చాలా అధికంగా ఉండేది. అయితే ఇండియాలో ఈ పరిస్థితి ఈనాడు కూడా యధాతథంగా ఉంది. అరబ్బుల్లో కూడా ఇటువంటి విశ్వాసాలే చోటుచేసుకొని ఉండేవి. వీరు దైవదూతలను అల్లాహ్ కుమార్తెలుగా భావించేవారు. వాళ్ళకు స్త్రీల పేర్లు పేట్టేవారు. (నజ్మ్ - 28) జిన్నుల పట్లకూడా వీరిలో ఇలాంటి విశ్వాసాలే ఉండేవి. (అస్సాఫ్ఫాత్ - 158). క్రైస్తవులుకూడా ఈవక్రమార్గాన్నే అనుసరిస్తూ ఈసా (అ)ను అల్లాహ్ కుమారుడుగా భావించారు. ఈనాటి వరకు అంటే ఈ ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఇంత అభివృద్ధి చెందినప్పటికీ వీరిలోని అధిక శాతం మంది ఈ మూఢనమ్మకాన్ని తమ విశ్వాసంగా పరిగణిస్తున్నారు. వీరిలోని పండితులు ''పుత్రత్వాన్ని'' వక్రీకరిస్తూ ఈసా (అ) మానవులే అయినా, దైవగుణాలుకలిగి ఉండేవారని పేర్కొనేవారు. అల్లాహ్ పట్ల పూర్వజాతుల్లో ఉన్న మూఢ విశ్వాసాలను దృష్టిలో పెట్టుకొని ఖుర్‌ఆన్ గ్రంథం బహుదైవారాధనను చాలా కఠినంగా ఖండించింది అల్లాహ్‌యే విశ్వసృష్టికర్త అనీ, అయన ఒక్కడే అని, ఆయన ఇతరులను జన్మనివ్వలేదని, ఇతరులకు ఆయన జన్మించలేదని కుటుంబాలకు, వంశాలకు ఆయన అతీతుడనీ, అతనికి ముందుగానీ అతనికి వెనుక గానీ ఎవరూ లేరనీ, ఆయన శాశ్వతంగా ఉంటున్నాడనీ, ఉంటాడనీ స్పష్టంగా తేల్చిచెప్పింది. ఖుర్‌ఆన్‌లోని సూరే ఇఖ్లాస్ అనే ఒక చిన్న సూరహ్‌లో తౌహీదె అస్మావసిఫాత్‌ని చాలాక్లుప్తంగా, అపూర్వమైన పంథాలో పేర్కొనటం జరిగింది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ﴿١﴾ اَللّٰهُ الصَّمَدُ ﴿٢﴾ لَمْ يَلِدْ ۙ وَلَمْ

يُوْلَدْ ﴿٣﴾ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ﴿٤﴾



ఇలాపలుకు ''ఆ అల్లాహ్ ఒకేఒక్కడు. అల్లాహ్ అక్కరలేనివాడు ఆయనకు సంతానం లేదు. ఆయన కూడా ఎవరికీ సంతానం కాదు. ఆయనకు సమానులు ఎవరూలేరు.''

(ఇఖ్లాస్ - 1-4)

మరోచోట జిన్నులనోట ఈ వాస్తవం ఇలా బహిర్గతం అయింది.

وَّاَنَّهٗ تَعٰلٰى جَدُّ رَبِّنَا مَا اتَّخَذَ صَاحِبَةً وَّلَا وَلَدًا ﴿٣﴾ وَّ

اَنَّهٗ كَانَ يَقُوْلُ سَفِيْهُنَا عَلَى اللّٰهِ شَطَطًا ﴿٤﴾ وَّاَنَّا ظَنَنَّآ

اَنْ لَّنْ تَقُوْلَ الْاِنْسُ وَالْجِنُّ عَلَى اللّٰهِ كَذِبًا ﴿٥﴾

మాప్రభువు వైభవం చాలా గొప్పది మహోఘనమైనది ఆయన ఎవరినీ భార్యగా గానీ, కుమారునిగా గాని ఎన్నుకోలేదు. మనలోని బుద్ధిహీనులు కొందరు అల్లాహ్ విషయంలో ఎన్నో అసత్యాలు పలుకుతున్నారు. మానవులు, జిన్నులు అల్లాహ్ విషయంలో ఎన్నడూ అసత్యం పలుకరని మేము భావించాము. (జిన్ - 3-5)

<u>3. తౌహీదె అస్మా వ సిఫాత్ :-</u> అల్లాహ్ (త) తన ఉనికిలో ఏవిధంగా ఒకే ఒక్కడో, అదేవిధంగా తన గుణగణాల్లో కూడా ఒకే ఒక్కడు. అతనికి పోలినవస్తువు ఏదీలేదు. తౌహీదె సిఫాత్ అంటే అల్లాహ్ (త) తన గురించి పేర్కొన్న గుణాలు ఇతరులేవరికీ అంటగట్ట కూడదు అంటే ఉదా! కు అల్లాహ్ విశ్వంలోని గోచర, అగోచరాలన్నీ తెలిసినవాడు. అయితే ఇతరులు కూడా ఈగుణంకలిగి ఉన్నారని భావించటం మహా అపరాధం. అదేవిధంగా అల్లాహ్ తన దాసుల విన్నపాలను వినేవాడు. అంటే ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎలాగైనా, ఏభాషలో అయినా పిలిచేవాని పిలువును అల్లాహ్ వినగలడు. దీన్ని ఇతరులకు అంటగట్టడం అల్లాహ్‌కు సాటికల్పించటం అవుతుంది.

అల్లాహ్ గుణాలుకొన్ని మానవులకూ ఉపయోగించటం జరుగుతుంది జ్ఞానాన్నే తీసుకోండి.

وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿١٠٢﴾

''ప్రతీవస్తువు గురించి ఆయనకు తెలుసు (అల్‌అన్‌ఆమ్ - 102)
అదేవిధంగా మానవుని గురించి ఇలాపేర్కొన బడింది

.....وَبَشَّرُوْهُ بِغُلٰمٍ عَلِيْمٍ ﴿٢٨﴾

‘‘వారు ఆయనకు ఒక జ్ఞానవంతుడైన కుమారుని గురించి శుభవార్త వినిపించారు.
(అజ్జారియాత్ - 28)

అయితే అల్లాహ్ జ్ఞానం, ఇస్ హాఖ్ (అ) జ్ఞానం సమానమని ఎవరైనా ఊహించగలరా? అల్లాహ్ (త) సున్నితస్వభావం, దయాగుణం గలవాడు

إِنَّهُۥ بِهِمْ رَءُوفٌ رَّحِيمٌ ﴿١١٧﴾

నిస్సందేహంగా ఆయన వారిపట్ల వాత్సల్యం మరియు కరుణతో వ్యవహరించాడు
(అత్తౌబహ్ - 117)

**అదే విధంగా మానవున్ని కూడా ఈ గుణాలతో పోల్చటం జరిగింది.**

لَقَدْ جَآءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ عَزِيزٌ
عَلَيْهِ مَا عَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُم بِٱلْمُؤْمِنِينَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٢٨﴾

ప్రజలారా! మీవద్దకు ఒక ప్రవక్తవచ్చాడు ఆయన స్వయంగా మీలోని వాడే మీరునష్టానికి గురికావటం ఆయనకు బాధ కలిగిస్తుంది ఆయన మీ సా ఫల్యాన్నే కాంక్షిస్తాడు. విశ్వాసుల పట్ల ఆయన వాత్సల్యం కలవాడు కారుణ్యం కలవాడు. (అత్తౌబహ్ - 128)

అయితే ఈ రెంటిలో చాలా తేడా ఉంది అల్లాహ్ వాత్సల్యంవేరు మానవుని వాత్సల్యం వేరు. ఈబేధం తెలియని చాలా మంది అజ్ఞానులు ప్రాపంచిక సంఘటనలను అర్థం చేసుకోలేక పోతున్నారు. అదేవిధంగా అల్లాహ్‌కు వినేవాడు, చూచేవాడు అనే రెండు గుణాలున్నాయి.

إِنَّ ٱللَّهَ كَانَ سَمِيعًۢا بَصِيرًا ﴿٥٨﴾

నిస్సందేహంగా అల్లాహ్ (త) వినేవాడు, చూచేవాడూనూ. (అన్‌నిసా - 58)
**మానవుని గురించి కూడా ఈగుణాలు ఉపయోగించబడ్డాయి.**

إِنَّا خَلَقْنَا ٱلْإِنسَٰنَ مِن نُّطْفَةٍ أَمْشَاجٍ نَّبْتَلِيهِ فَجَعَلْنَٰهُ سَمِيعًۢا بَصِيرًا ﴿٢﴾

మేము మానవుణ్ణి ఒక మిశ్రమ వీర్యబిందువు ద్వారా సృష్టించాము. అతన్ని పరీక్షించే నిమిత్తం వినేవాడుగా, చూసే వాడుగా చేసాము. (దహ్ర్ - 2)

అయితే అల్లాహ్ గుణాలు, మానవుని గుణాలు ఎంతమాత్రం సమానం కాలేవు.

ఈ ఉదాహరణలద్వారా సృష్టికర్త మరియు సృష్టితాల గుణాలయొక్క పదాలలో పోలికలు ఉన్నా వాటి అర్థాలలో ఏమాత్రం పోలికలు లేవని స్పష్టం అవుతుంది. మానవుని గుణాలు తాత్కాలికమైనవి, సృష్టికర్త గుణాలు శాశ్వతమైనవి మానవుని గుణాలు అవయవాలకు కట్టుబడి ఉన్నాయి. కొంత కాలం తర్వాత నాశనం అవుతాయి కాని సృష్టికర్త గుణాలకు ఎలాంటి హద్దులూ, కట్టుబాట్లు లేవు. సృష్టికర్త గుణాలను, సృష్టితాల గుణాలతో పోల్చటం తౌహీదె అస్మా వ సిఫాత్‌కి **నిరుద్ధం.**

తఫ్సీరుల్ మనార్ రచయిత ఇలా పేర్కొన్నారు :-

ఆయన కారుణ్యమూర్తి అయితే ఆయన కారుణ్యం సృష్టితాల వంటి కారుణ్యంకాదు. మరియు ఆయన ఆగ్రహం సృష్టతాల ఆగ్రహం వంటిది కాదు ‘‘ఇస్తివా అలల్ అర్ష్’’ కూడా ఆయన గురించి ధృవీకరించ బడింది, కాని రాజుల మాదిరిగా కాదు అల్లాహ్ (త) నామములు గుణగణాలు, చేతలు అన్నీ మనకు బోధించ బడ్డాయి. వాటి ద్వారా ఆయన ఔన్నత్యం, పరిపూర్తత, ఠీవి, సుందరత్వం, కార్యాల స్థితి మనం తెలుసుకోగలం. వాటిని మనం ఈ పదాల ద్వారానే గుర్తిస్తాము. దీనికి తోడు ఆయనకు పోలినది ఏదీ లేదని మనకు శెలవియ్య బడింది పదాలు ఒకేవిధంగా ఉన్నాయని వాటి స్థితులు కూడా ఒకే విధంగా ఉంటాయని భావించరాదు. (రషీద్‌రజామిశ్రీ, తఫ్‌సీరుల్‌మనార్ - 9/447)

**దీన్ని గురించి ఇమామ్ ఇబ్నె ఖుజైమహ్ తన రచన ‘‘కితాబుత్తౌహీద్’’లో ఇలా పేర్కొన్నారు:-**

ఆయన దృష్టి ప్రతి వస్తువునూ ఆవరించిఉంది. ఆయన సముద్రగర్భాలలో దాగి ఉన్న వాటిని కూడా చూస్తాడు. ఆయన తన సింహాసనంపై నుండి ప్రతివస్తువునూ వీక్షిస్తాడు. మానవుని వద్ద కళ్ళు ఉన్నాయి కాని వాటితో కేవలం కళ్ళ ముందు ఉన్నవాటినే చూడగలడు. ఒక్కోసారి అతని కళ్ళుకూ వస్తువుకూ అడ్డంగా ఏదీ లేకపోయినా ఆ వస్తువు కనబడదు మానవుడు ఆరోగ్యంగా ఉన్నా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మరో వ్యక్తిని చూడలేడు అదేవిధంగా ఏ మానవుడూ భూమి లోపల ఏమున్నది! ఏం జరుగుతుంది? భూమిలోపల ఏఏవస్తువులు ఉన్నాయి అంత ఎందుకు ఒక వస్తువు పై 1/2 సె.మీ. మట్టిపొర ఉన్నా దానినీ చూడలేడు. అంతే కాదు తెరఉన్నా పొర ఉన్నా చూడ లేడు.’’ (కితాబు త్తౌహీద్, ఈజిప్ట్ - పేజీ - 35)

తెలిసి వచ్చిన విషయం ఏమిటంటే అల్లాహ్ (త) గుణగణాల్లో ఎవరూ, ఏమాత్రం భాగస్వాములు కాలేరు అయితే ఈ వాస్తవం అర్థంకాని అనేక జాతులు ఈ విషయంలో పొరపాటుకుగురయ్యారు. ఖుర్ఆన్‌లో అనేక చోట్ల అగోచరజ్ఞానం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉందని, చివరికి దైవదూతలు, దైవప్రవక్తలకు కూడా అగోచర జ్ఞానం లేదని, అల్లాహ్ (త) వాళ్ళకు అగోచర జ్ఞానాన్ని ఎంత తెలియజేస్తే అంతే తెలిసేదని స్పష్టంగా పేర్కొనటం జరిగింది.

قُلْ يَاَهْلَ الْكِتٰبِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَاۤءٍۢ بَيْنَنَا وَبَيْنَكُمْ

ఓ ప్రజలారా! మాకూ మీకూ మధ్య సమానమైన ఒక విషయం వైపునకు రండి. (ఆలి ఇమ్రాన్ 64)

ఓ ఇస్రాయీలు సోదరులారా! ఉజైర్ (అ) అల్లాహ్ (త) సంతానమని మీరు విశ్వసిస్తున్నారు. ఇంకా అతనికి చావు వచ్చిందని కూడా నమ్ముతున్నారు. అల్లాహ్ (త) సజీవుడు, నిత్యుడు అనే విషయాన్ని గురించి ఎప్పుడైనా అలోచించారా? అయన సంతానంలోనూ ఈ గొప్పగుణాలు ఉండాలి మరి, ఉజైర్ (అ) కి మరణం ఎందుకు సంభవించింది? మరణించినవాడు అల్లాహ్ (త) సంతానం ఎలా కాగలడు?

ఓ క్రైస్తవ సోదరులారా! ఈసా (అ) అల్లాహ్ కుమారులని మీరు విశ్వసిస్తున్నారు. ఇంకా అతనికి శిలువ పైకి ఎక్కించారని కూడా నమ్ముతున్నారు. అల్లాహ్ (త) మహాబలవంతుడు, ఆధిక్యతగల వాడు అనే విషయాన్ని గురించి ఎప్పుడైనా అలోచించారా? మరి అయన కుమారుడు శిలువపైకి ఎక్కించబడేంత బలహీనుడా? శిలువపై ఎక్కించబడినవాడు అల్లాహ్ (త) కుమారుడు ఎలా కాగలడు?

ఓ హిందూ సోదరులారా! ప్రపంచంలో 33 కోట్ల దేవుళ్ళు ఉన్నారని, ప్రతి ఒక్కరికీ వారి కోర్కెలు తీర్చే దేవుడు ఉన్నాడనీ మిగతా 32 కోట్ల 99 లక్షల 99 వేల 9 వందల 99 దేవుళ్ళు అతని కోర్కెలు తీర్చలేరనీ మీరు విశ్వసిస్తున్నారు. ఒక వేళ ‘‘32 కోట్ల 99 లక్షల 99 వేల 9 వందల 99 దేవుళ్ళు ఏమీ చేయలేని వారైతే మరి వారిలో నుండే ఒక దేవుడు కోరికలు ఎలా తీర్చగలడు?’’ అనే విషయాన్ని మీరెప్పుడైనా అలోచించారా?

ఓ మహా పురుషులను నమ్మే సోదరులారా! అలీ హజ్‌వేరీ (ర) నిధులు ప్రసాదిస్తారని, ఖ్వాజా ముయీనుద్దీన్ చిష్తీ తుఫానుల నుండి రక్షిస్తారని, అబ్దుల్ ఖాదర్ జీలానీ కష్టాలను, అపదలను తొలగిస్తారనీ, ఇమామ్ బరీ ...



జాతకాలు సరిచేస్తారని, సుల్తాన్ బాహు సంతానం ప్రసాదిస్తారని మీ విశ్వాసం. అలీ హజ్‌వేరీ లేనప్పుడు నిధులు ఎవరు ప్రసాదించేవారు? ముయీనుద్దీన్ చిష్తీ లేనప్పుడు తుఫానుల నుండి ఎవరు రక్షించేవారు? అబ్దుల్ ఖాదర్ జీలానీ లేనప్పుడు కష్టాలనుండి, ఆపదల నుండి ఎవరు రక్షించేవారు, ఇమామ్ బరీ లేనప్పుడు జాతకాలు ఎవరు సరిచేసేవారు?, సుల్తాన్ బాహు లేనప్పుడు సంతానం ఎవరు ప్రసాదించేవారు? అనే విషయాన్ని మీరెప్పుడైనా అలోచించారా?

సోదరులారా! నామాటను కొంచెం ధ్యానంగా వినండి, అల్లాహ్ అవతరింపజేసిన బోధనల్లో ఎలాంటి వ్యత్యానం ఉండబోదు. కాని మీ నమ్మకాలు, అలోచనలు, విరుద్ధంగా ఉన్నాయనడానికి సాక్ష్యం ఈ నమ్మకాలు, అలోచనలు అల్లాహ్ (త) తరుపున అవతరించబడనివి కావటమే.

**ప్రజలారా! మీకూ మాకూ మధ్య సమానమైన ఒక విషయం వైపుకు రండి.**

దీని బోధనల్లో ఎలాంటి వ్యత్యాసం లేదు.

అత్మలకు ఔన్నత్యాన్ని, స్వాతంత్రాన్ని ప్రసాదిస్తుంది.

మానవులకు గౌరవ మర్యాదల్ని, గొప్పతనాన్ని ప్రసాదిస్తుంది.

మానవులకు శాంతి భద్రతలు, ధర్మం, న్యాయం, సమానత్వం, స్వాతంత్రం, సోదరభావం, ప్రేమానురాగాలు మొదలైన గొప్పవిలువలకు బాధ్యత వహిస్తుంది.

మానవ జాతిని నరకాగ్ని నుండి కాపాడుతుంది.

అది ఒకే ఒక్క వచనం

لَآ اِلٰـــهَ اِلَّا اللّٰهُ

అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యులెవరూ లేరు

ءَاَرْبَابٌ مُّتَفَرِّقُوْنَ خَيْرٌ اَمِ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ۝٣٩

మీరే అలోచించండి! చాలా మంది విభిన్న ప్రభువులు మేలా లేక సర్వశక్తి మంతుడు అయిన ఏకైక దేవుడు మేలా? (12:39)

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۝٤

మేము నిన్నే ఆరాధిస్తున్నాము. సహాయం కొరకు నిన్నే అర్థిస్తున్నాము. ( ఫాతిహా – 5)

అంటే దీని అర్థం ఓ అల్లాహ్! మేము నిన్నే ఆరాధిస్తున్నాము నిన్ను వదలి ఇతరుల్ని ఆరాధించటం లేదు. ఇందులో అల్లాహ్‌నే ఆరాధిస్తామని ఒప్పుకోలు మరియు ఇతరులను ఆరాధించమని తిరస్కృతి ఉంది. కేవలం అల్లాహ్‌ను ఆరాధించటమే ''తౌహీద్'' అవుతుంది. అల్లాహ్ తోపాటు ఇతరుల్ని కూడా ఆరాధించటం అల్లాహ్‌కు సాటి కల్పించటం (షిర్క్) అవుతుంది.

ఎలాంటి ఆరాధన అయినా అది అల్లాహ్‌కే చెందుతుంది. ప్రవక్తలను, మహాపురుషులను, పుణ్యాత్ములను, పండితులను, పూజించడం మహాపాపం. ఎందుకంటే వారందరూ అల్లాహ్ దాసులే వారు ఆరాధనకు అనర్హులు. ఎందుకంటే సృష్టికర్త, ప్రభువు, పోషకుడే ఆరాధ్యుడు కాగలడు. అందువల్ల ఆయన తప్ప ఇతరులెవ్వరినీ ఆరాధించటం, సజ్దాచేయుటం , ప్రదక్షణ చేయుటం, మొక్కు బడులు చెల్లించటం తగదు ఒక వేళ ప్రవక్తలనూ, మహాత్ములనూ ఆరాధించటం ధర్మమే అయితే ముస్లిములకు, అవిశ్వాసులకు ఎంతమాత్రం తేడా ఉండదు ఎందుకంటే క్రైస్తవులు ఈసా (అ) ను ఆరాధిస్తున్నారు. మరి హిందువులు తమ దేవీ, దేవతలను. పూజిస్తున్నారు. కేవలం అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించే వాడు ముస్లిమ్. అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించే వాడే కాఫిర్.(తిరస్కారి)

لَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ فَقَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ إِنِّي أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿٥٩﴾

మేము నూహ్‌ను అతని జాతి వద్దకు పంపాము. అతను ఇలా అన్నాడు ''ఓ నాజాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు.

(అల్ ఆరాఫ్ - 59)

وَإِلَىٰ عَادٍ أَخَاهُمْ هُودًا ۗ قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۚ أَفَلَا تَتَّقُونَ ﴿٦٥﴾

ఆద్ జాతివద్దకు మేము వారి సోదరుడు హూద్‌ను పంపాము అతను ఇలా అన్నాడు ''ఓ నాజాతి సోదరులారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్యుడు లేడు.

(అల్ ఆరాఫ్ - 65)

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَالِحًا ۗ قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ

సమూద్ జాతి వద్దకు మేము వారి సోదరుడు సాలిహ్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు.



''ఓ నాజాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు.

(అల్ ఆరాఫ్ - 73)

وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا ۗ قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ

మేము మద్‌యన్ జాతివారి వద్దకు వారి సోదరుడు షుఐబ్‌ను పంపాము అతను ఇలా అన్నాడు, ''ఓ నా సోదరులారా! అల్లాహ్‌నే ఆరాధించండి ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు. (అల్ ఆరాఫ్ - 85)

అల్లాహ్ (త) ప్రతి ప్రవక్తకూ కేవలం అల్లాహ్‌నే ఆరాధించండని, ఆయన్ను వదలి ఇతరులను ఆరాధించకండని మాత్రమే ఆదేశించాడు

وَإِيَّاكَ نَسْتَعِينُ ﴿٤﴾

సహాయం కొరకు మేము నిన్నే అర్థిస్తున్నాము. (అల్ ఫాతిహా - 4)

అంటే మేము ఇతరుల సహాయం కోరము, అర్థించము. ఓ అల్లాహ్ మేము కేవలం నిన్నే సహాయం కోరుతున్నాము నిన్నే అర్థిస్తున్నాము. ఎందుకంటే నీతప్ప ఇతరులెవ్వరూ సహాయం చేయలేరు. ఇవ్వలేరు.

وَمَا لَكُم مِّن دُونِ اللَّهِ مِن وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿١٠٧﴾

ఆయన తప్ప మిమ్మల్ని సంరక్షించేవారు, మీకు సహాయం చేసే వారు ఎవరూ లేరనే సంగతి మీకు తెలియదా?

(అల్‌బఖరహ్ - 107)

وَالَّذِينَ تَدْعُونَ مِن دُونِهِ لَا يَسْتَطِيعُونَ نَصْرَكُمْ وَلَا أَنفُسَهُمْ يَنصُرُونَ ﴿١٩٧﴾

అల్లాహ్ ను వదలి మీరు వేడుకునే వారు మీకూ సహాయం చేయలేరు తమకు తామూ సహాయంచేసుకోలేరు.

(అల్ ఆరాఫ్ - 197)

قُل لَّا أَمْلِكُ لِنَفْسِي نَفْعًا وَلَا ضَرًّا إِلَّا مَا شَاءَ اللَّهُ

నా లాభనష్టాల విషయంలో నాకు ఎటువంటి అధికారమూ లేదు. అల్లాహ్ మాత్రమే కోరింది తప్ప. (అల్ ఆరాఫ్ - 188)

قُلْ إِنِّي لَا أَمْلِكُ لَكُمْ ضَرًّا وَلَا رَشَدًا ﴿٢١﴾

ఓ ప్రవక్తా ఇలా అను! మీకు నష్టం కలిగించటం లేదా మీకు మేలు చేకూర్చటం అనేది నా ఆధీనంలో లేదు. (అల్ జిన్న్ - 21)

**ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు:-**

اذا سالت فاسئل الله و اذا استعنت فاستعن بالله (ترمذی)

ఏ వస్తువునైనా అడిగితే కేవలం అల్లాహ్‌నే అడుగు సహాయం కోరితే కేవలం అల్లాహ్‌నే సహాయం కోరు. (తిర్మిజి)

وَإِذَا سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌ أُجِيبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِ فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي لَعَلَّهُمْ يَرْشُدُونَ ﴿١٨٦﴾

నా దాసులు నా గురించి నిన్ను అడిగితే, నేను వారికి అత్యంత సమీపంగానే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినపుడు నేను అతని పిలుపును వింటాననీ, సమాధానం పలుకుతాననీ ఓ ప్రవక్తా నీవు వారికి తెలుపు. అయితే వారు నా ఆదేశాలను స్వీకరించాలి, నన్ను విశ్వసించాలి తద్వారా వారు రుజుమార్గం పొందగలరు. (అల్ బఖరహ్ - 186)

وَقَالَ رَبُّكُمُ ادْعُونِي أَسْتَجِبْ لَكُمْ

నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. (అల్‌మూమిన్ - 60)

قال يسال احدكم ربه حاجته كلها حتى يسا الملح
وحتى يساله شسع نعليه اذا انقطع (مشكاة)

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''ప్రతివ్యక్తి తన అవసరాలకు తన ప్రభువునే అర్థించాలి చివరికి ఉప్పు అయినా సరే ఆయన్నే అర్థించాలి, చెప్పు తెగిపోయినా ఆయన్నే అర్థించాలి. (మిష్కాత్)

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ﴿٥﴾

ఓ అల్లాహ్! మాకు సన్మార్గం ప్రసాదించు. (అల్ ఫాతిహా - 5)

సన్మార్గం ప్రసాదించటం అనే దానికి రెండు అర్థాలు ఉన్నాయి. సన్మార్గం ప్రసాదించటానికి ఒక అర్థం రుజు మార్గం చూపటం : అల్లాహ్ (త) ప్రవక్తల ద్వారా ప్రజలందరికీ రుజుమార్గం చూపుతాడు అయితే కొందరు ప్రవక్తలు చూపిన మార్గాన్ని అనుసరిస్తారు. చాలా మంది తిరస్కరించి దాన్ని అవలంభించరు.

సన్మార్గం ప్రసాదించటం అంటే మరో అర్థం భాగ్యం ప్రసాదించుట :- అంటే సన్మార్గంపైనడిచే భాగ్యం ప్రసాదించుట. అయితే దాసునిలో సత్యాన్ని పొందే, స్వీకరించే తపన ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. అప్పుడు అల్లాహ్ (త) ఆ దాసునికి సన్మార్గంపై నడిపిస్తాడు. ఉదా:- అజాన్ ద్వారా అందరినీ ఆహ్వానించటం జరుగుతుంది. అందరూ అజాన్ శబ్దాన్ని వింటున్నారు. అయితే నమాజ్ చదివే భాగ్యం కేవలం నమాజ్ చదవాలనుకునే వారికే కలుగుతుంది.

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ﴿٥﴾ صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ﴿٧﴾

ఈ సన్మార్గం తౌహీద్ మార్గం. ఈ మార్గాన్ని అనుసరించేవారిని అల్లాహ్ అనుగ్రహించాడు. అల్లాహ్ ఆగ్రహానికి గురయిన వారు యూదులు వారు తౌహీద్ మార్గాన్ని తిరస్కరించారు. వీరు ఉజైర్‌ని అల్లాహ్ కుమారుడుగా భావించేవారు, ఇంకా వారిని ఆరాధించేవారు. (అల్ ఫాతిహా - 5-7)

అదేవిధంగా క్రైస్తవులు మార్గభ్రష్టత్వానికి గురయ్యారు. వీరు తౌహీద్ మార్గాన్ని వదలి ఈసా (అ) ని అల్లాహ్ కుమారుడుగా భావించేవారు.అదేవిధంగా విగ్రహారాధకులు తౌహీద్ మార్గాన్ని వదలి, మార్గభ్రష్టత్వానికి గురయ్యారు. అదేవిధంగా సమాధి ఆరాధకులు కూడా మార్గ భ్రష్టత్వానికి గురయి, సమాధులపై సజ్దాలు (సాష్టాగప్రమాణాలు) చేస్తున్నారు. సమాధులచుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ఇది ఎంత

మాత్రం సన్మార్గం కాదు. తౌహీద్ (ఏకదైవారాధన) అంటే కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలి కేవలం అల్లాహ్‌కే సాష్టాంగ ప్రమాణం (సజ్దా) చేయాలి అల్లాహ్ గృహంచుట్టూ మాత్రమే ప్రదక్షణ చేయాలి మొక్కు బడులు కేవలం అల్లాహ్‌కే చెల్లించాలి అల్లాహ్ కొరకే జంతువులను జబహ్ చేయాలి.

## సజ్దా కేవలం అల్లాహ్ కొరకే ధర్మ సమ్మతం.

1) قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَ
مَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿١٦٢﴾ لَا شَرِيكَ لَهُ ۖ وَبِذَٰلِكَ أُمِرْتُ
وَأَنَا أَوَّلُ الْمُسْلِمِينَ ﴿١٦٣﴾

ఇలా పలుకు ''నా నమాజ్ నా ఆరాధనలు, నా జీవన్మరణాలు సమస్తమూ సకలలోకాల కూ ప్రభువైన అల్లాహ్ కొరకే. ఆయనకు ఎటువంటి భాగస్వామీ లేడు. దీన్ని గురించే నన్ను ఆదేశించబడింది. అందరి కంటే ముందు విధేయతతో తలవంచేవాణ్ణి నేనే.

(అల్‌అన్‌ఆమ్ - 163, 164)

2) ఖైస్ బిన్ సఅద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''నేను హీరా (యమన్‌లోని ఒక పట్టణం) వచ్చాను. అక్కడి ప్రజలు తమ పాలకునికి సజ్దా చేయడం చూసాను. ఈ పాలకులకంటే ప్రవక్త (స) సజ్దాకు ఎక్కువగా అర్హులని నేను భావించాను ప్రవక్త (స) వద్దకు వచ్చిన తర్వాత నేనిలా అన్నాను : ఓ ప్రవక్తా! హీరా ప్రజలు తమ పాలకునికి సజ్దా చేయడం నేను చూసాను. అయితే మీరు వారి కంటేసజ్దాకు అర్హు లైన వారు. అప్పుడు ప్రవక్త (స) సరే మీరు నా సమాధి వైపుగా వెళుతూ నాసమాధిపై సజ్దా చేస్తారా? అని ప్రశ్నించారు. అప్పుడు నేను ''లేదు'' అని సమాధాన మిచ్చాను అప్పుడు ప్రవక్త (స) మరి ఇప్పుడు కూడా నన్ను సజ్దా (సాష్టాంగప్రమాణం) చేయకండి. ఒకవేళ నేను ఎవరికైనా ఆదేశిస్తే తమ భర్తలకు సాష్టాంగ ప్రమాణంచేయమని స్త్రీలను ఆదేశించే వాడిని పురుషులకు అల్లాహ్ (త) ప్రసాదించిన ఉన్నత స్థానం కారణంగా, ''అని సమాధాన మిచ్చారు. (అబూదావూద్)

## మొక్కుబడులు కేవలం అల్లాహ్‌కే చెల్లించాలి ఇతరులకు చెల్లించడం ఎంత మాత్రం ధర్మసమ్మతంకాదు.

తారిఖ్ బిన్ షిహాబ్ ఉల్లేఖన! ''ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.'' ఒకవ్యక్తి కేవలం ఒక్క ఈగవల్ల నరకంలో ప్రవేశించాడు, మరొకవ్యక్తి స్వర్గంలో. ప్రవక్త (స) అనుచరులు అదెలా? అని విన్నవించు కున్నారు. ప్రవక్త (స) ఇలా వివరించారు,'' ఇద్దరు వ్యక్తులు ఒక ప్రాంతం గుండా వెళ్ళారు అక్కడి వర్గానికి ఒక విగ్రహం ఉండేది ఎవరైనా సరే ఆ విగ్రహానికి నైవేద్యం పెట్టకుండా అక్కడి నుండి వెళ్ళ వెలిగే వారు కారు. వారిలో ఒకరిని విగ్రహం పేర నైవేద్యం పెట్టమని కోరడం జరిగింది దానికి అతను నావద్ద ఏమి లేదని సమాధాన మిచ్చాడు అప్పుడు అవర్గం వారు ''నువ్వు విగ్రహానికి నైవేద్యం పెట్టవలసిందే అది ఒక్క ఈగ అయినా సరే.'' ఆప్రయాణీకుడు ఈగను పట్టి విగ్రహానికి నైవేద్యంగా సమర్పించాడు. అతనికి అక్కడి నుండి వెళ్ళే అనుమతి లభించింది అతడు నరకంలోనికి ప్రవేశించాడు.

అక్కడి వర్గం వారు రెండవ వ్యక్తిని కూడా అదేవిధంగా ఆదేశించారు. దానికి అతడు అల్లాహ్‌కు తప్ప ఇతరులేవ్వరికీ నేను నైవేద్యాలు సమర్పించను అని సమాధానమిచ్చాడు. ''వారు అతన్ని చంపివేసారు. అతడు స్వర్గంలో ప్రవేశించాడు.

## సహాయం కొరకు అల్లాహ్‌నే అర్థించాలి.

وَإِذَا
1) سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌ ۖ أُجِيبُ دَعْوَةَ الدَّاعِ إِذَا
دَعَانِ ۖ فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي لَعَلَّهُمْ يَرْشُدُونَ ﴿١٨٦﴾

నాదాసులు నిన్ను నా గురించి అడిగితే, నేను వారికి అత్యంత సమీపంగానే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినపుడు నేను అతని పిలుపును వింటాననీ, సమాధానం పలుకుతాననీ, ఓ ప్రవక్తా నీవు వారికి తెలుపు. అయితే వారు నా సందేశం స్వీకరించాలి నన్ను విశ్వసించాలి. తద్వారా వారు సన్మార్గం పొందగలరు. (అల్ బఖరహ్ - 186)

2) **నోమాన్ బిన్ బషీర్ ఉల్లేఖన :** ప్రవక్త (స) దుఆను ఆరాధన అని ఉపదేశించారు. ఆవెంటనే ఈ వాక్యాన్ని పఠించారు. ''మీప్రభువు ఇలా ఆదేశిస్తున్నాడు.'' నన్ను విన్న వించుకోండి, నేను మీ విన్నపాన్ని అంగీకరిస్తాను. నా ఆరాధన నుండి ముఖం త్రిప్పుకున్న వారిని నేను అతి త్వరలో అవమాన పరచి నరకంలో పడవేస్తాను. (తిర్‌మిజి)

3) **ఉమర్ బిన్ ఖత్తాబ్ ఉల్లేఖన :** ప్రవక్త (స) ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. ''ఒక వేళ మీరు అల్లాహ్‌ను ఎలా నమ్మాలో అలా నమ్మకం కలిగి ఉంటే, పక్షులకు ఆహారం ప్రసాదిస్తున్నట్లు ఆయన మీకూ ఆహారం ప్రసాదిస్తాడు పక్షులు ఉదయం ఖాళీకడుపులతో వెళతాయి సాయంత్రం కడుపునింపుకొని వస్తాయి. (ఇబ్నెమాజ)

అల్లాహ్ (త) మనకు అతిసమీపంగా ఉండి, నన్ను అడగండి, నేను ఇస్తాను అని అంటుంటే మరి మనం అల్లాహ్‌ను వద ఇతరులను అడగడం దేనికి?

## అమరవీరులు అల్లాహ్ వద్ద సజీవులుగా ఉన్నారు.

وَلَا تَحْسَبَنَّ الَّذِينَ قُتِلُوا
فِي سَبِيلِ اللَّهِ أَمْوَاتًا ۚ بَلْ أَحْيَاءٌ عِندَ رَبِّهِمْ يُرْزَقُونَ ﴿١٦٩﴾

అల్లాహ్ మార్గంలో హత్య చేయబడిన వారిని మృతులుగా భావించకండి. వాస్తవానికి వారు సజీవులు. తమ ప్రభువు వద్ద ఆహారాన్ని పొందుతున్నారు. (ఆలిఇమ్రాన్-169)

ధార్మిక విద్వాంసులు వాస్తవంగా వారు సజీవంగా ఉన్నారని భావిస్తున్నారు. ప్రామాణిక హదీసులద్వారా వారి ఆత్మలు పచ్చని పిచ్చుక గూళ్ళలో ఉంటాయి. అవి స్వర్గ ఫలాలను తింటాయి అల్లాహ్ సింహాసనం క్రింద నివసిస్తున్నాయి. వారి పట్ల అల్లాహ్ చూపిన గౌరవానికి అవి సంతృప్తిగా ఉన్నాయి. ఇంకా ఇహలోకంలో ఉన్న వారి విశ్వాస సోదరులను గురించి ఇలా ఆలోచిస్తూ సంతోషిస్తున్నారు. ''వారికి కూడా అక్కడి నుండి వచ్చిన తర్వాత భయంగానీ, విచారంగానీ ఉండదు. స్వర్గంలో సుఖభోగాలను వారు అనుభవిస్తున్నారు.''

**హాఫిజ్ ఇబ్నుల్ ఖయ్యూమ్ ఇలా పేర్కొన్నారు.** ''ఈ వాక్యంలో అల్లాహ్ (త) ప్రవక్త (స)ను, సహచరులను ఓదార్చుతూ, ఉహద్‌మైదానంలో పోరాడిన అమర వీరులను మృతులుగా భావించకండని, వారు అల్లాహ్ వద్ద వాస్తవ జీవితాన్ని గడుపుతున్నారనీ, సమస్త అనుగ్రహాలనూ పొందు తున్నారనీ సెలవిచ్చాడు.

<u>నోట్ :-</u> అమరవీరులు అల్లాహ్ వద్ద సజీవంగా ఉన్నారు. సమాధులలో లేరు. వారి భార్యలతో వివాహం చేసుకోవటం, వివాహం చేయటం ధర్మసమ్మతమే ఎందు కంటే వారి భర్తలు ఇహలోకంలో లేరు. అల్లాహ్ వద్ద సజీవంగా ఉన్నారు. వారి ఆస్తి పంచబడుతుంది. వారి సంతానం అనాధలుగా పరగణించ బడుతుంది. అమరవీరులు మనమాటలను వినలేరు. ఎందుకంటే, వారు ఇహలోకంలో సజీవంగా లేరు. ఆకాశాలపై అల్లాహ్ వద్ద సజీవంగా ఉన్నారు.

## సమాధిపూజ (షిర్క్) మహాపాపం

1. అబుల్ హియాజ్ అసదీ ఉల్లేఖన :- నాతో అలీ (ర) ఇలా అన్నారు. ''ప్రవక్త (స) నన్ను పంపిన పని మీద నిన్ను నేను పంపనా? మొదటిది కనిపించిన చిత్రాల్ని చెరిపివేయడం, రెండవది ఎత్తుగా కట్ట బడిన సమాధులను నేలమట్టం చేయటం. (ముస్లిమ్)



2. ప్రవక్త (స) సమాధులపై కట్టడాలు నిర్మించటాన్ని, వాటి పై కూర్చోవటాన్నీ వాటిని అలంకరించటాన్నీ నిషేధించారు. (ముస్లిమ్)

3. సమాధులను పటిష్టంగా తయారు చేయటాన్నీ, వాటిపై ఎలాంటి వాక్యాలయినా లిఖించటాన్నీ ప్రవక్త (స) నిషేధించారు. (అబూదావూద్)

4. యూదులను, క్రైస్తవులను అల్లాహ్ (త) ఈకారణంగానే శపించాడు : వారు ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా, మస్జిదులుగా చేసుకునేవారు. అందువల్లే ప్రవక్త (స) దీన్నుండి తన అనుచర సంఘాన్ని హెచ్చరించారు. (ముత్తఫకున్ అలైహి)

5. అల్లాహ్ ఆ రోజున ఈ ప్రజలను, వారు ఆయనను కాదని, పూజిస్తున్న దేవుళ్ళనూ ఒకచోట చేరుస్తాడు. ఇంకా ఇలా అడుగుతాడు. నా ఈ దాసులను మీరే మార్గం తప్పించారా లేక స్వయంగా వారే రుజుమార్గం తప్పిపోయారా?(అల్ ఫుర్ఖాన్-17)

6. అప్పుడు వారు ఇలా విన్నవించుకుంటారు. ''నీవు అత్యంత పరిశుద్ధుడవు నిన్ను తప్ప మరొకరిని మా రక్షకుడుగా చేసుకునే ధైర్యం ఎంత మాత్రం మాకు లేదు. కాని నీవు వారికీ, వారి పూర్వీకులకు ప్రాపంచిక అనుగ్రహాలను పుష్కలంగా ప్రసాదించావు. చివరకు వారు ఉపదేశాన్ని మరచి దౌర్భాగ్య స్థితికి చేరుకున్నారు. (అల్ ఫుర్ఖాన్ - 18)

## అగోచర జ్ఞానం

1. అగోచరజ్ఞానం కేవలం అల్లాహ్‌కు తప్ప మరెవరికీ లేదు.

قُل لَّا أَمْلِكُ لِنَفْسِي نَفْعًا وَلَا ضَرًّا إِلَّا مَا شَاءَ اللَّهُ ۚ وَلَوْ
كُنتُ أَعْلَمُ الْغَيْبَ لَاسْتَكْثَرْتُ مِنَ الْخَيْرِ وَمَا مَسَّنِيَ
السُّوءُ ۚ إِنْ أَنَا إِلَّا نَذِيرٌ وَبَشِيرٌ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿١٨٨﴾

ఓ ప్రవక్తా! ఇలా పలుకు, ''నా లాభనష్టాల విషయంలో నాకు ఎటువంటి అధికారము లేదు. అల్లాహ్ కోరింది తప్ప నాకే గనుక అగోచరజ్ఞానం ఉన్నట్లయితే, నేను ఎన్నో ప్రయోజనాలను నా కొరకు పొంది ఉండేవాణ్ణి. నాకు ఎన్నటికీ ఏ నష్టమూ వాటిల్లేది కాదు అయితే నేను కేవలం విశ్వసించే వారికి హెచ్చరించే వాడిని, శుభవార్త ఇచ్చే వాడిని మాత్రమే. (అల్ ఆరాఫ్ - 188)

2. **అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :** ఒకనాడు ప్రవక్త (స) తన అనుచరుల మధ్య కూర్చొని ఉన్నారు. ఒకవ్యక్తి వచ్చి ప్రళయం ఎప్పుడు సంభవిస్తుంది? అని ప్రశ్నించాడు. దానికి ప్రవక్త (స)'' ప్రశ్నించబడిన వాడు ప్రశ్నించిన వానికంటే ఏమాత్రంఅధికంగా ఎరుగడు అయితే నీకు దాని సూచనలు మాత్రం తెలియజేస్తున్నాను. మొదటి సూచన ఏమనగా స్త్రీ తన యజమానిని కంటుంది. రెండవది. దుస్తులు, చెప్పులు ధరించని వారు నాయకులుగా చెలామణి అవుతారు. మూడవది. పశుకాపరులు పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తారు. ఇంకా, తీర్పుదినం ఈ ఐదు విషయాల్లో ఉంది వీటి గురించి అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ తెలియదని అంటూ వాక్యం పఠించారు. ''నిస్సందేహంగా అల్లాహ్‌కే ప్రళయజ్ఞానం ఉన్నది ఆయనే వర్షం కురిపిస్తాడు గర్భాలలో ఎమున్నదో ఆయనకే తెలుసు. తాను రేపు ఏమి సంపాదించనున్నదో ఏప్రాణీ ఎరుగుదు. ఎక్కడ మృత్యువు సంభవిస్తుంది అనేదీ ఎవరికీ తెలియదు అల్లాహ్‌యే అన్నీ తెలిసినవాడు, అన్నిటినీ కనిపెట్టి ఉన్నవాడు.

(లుఖ్మాన్ - 34) (ముస్లిమ్)

## జిన్నాతులకు అగోచర జ్ఞానం లేదు.

فَلَمَّا قَضَيْنَا عَلَيْهِ الْمَوْتَ مَا دَلَّهُمْ عَلَىٰ مَوْتِهِ
إِلَّا دَابَّةُ الْأَرْضِ تَأْكُلُ مِنسَأَتَهُ ۖ فَلَمَّا خَرَّ تَبَيَّنَتِ الْجِنُّ
أَن لَّوْ كَانُوا يَعْلَمُونَ الْغَيْبَ مَا لَبِثُوا فِي الْعَذَابِ الْمُهِينِ ﴿١٤﴾

సులైమాన్ పై మేము మరణనిర్ణయాన్ని అమలు జరిపినప్పుడు, జిన్నాతులకు అతని మరణవార్తతెలియజేసిన అతని చేతి కర్రను తింటూ ఉన్న చీడపురుగు తప్ప మరొకటేదీ కాదు. సులైమాన్ పడిపోగా, తనుకు అగోచర జ్ఞానం ఉండి ఉంటే ఈ అవమానకరమైన బాధకు గురయి ఉండే వారము కాము అని జిన్నాతులకు స్పష్టంగా తెలిసిపోయింది.

(సబా - 14)

**వివరణ :–** సులైమాన్ (అ) కాలంలో జిన్నాతులకు అగోచరజ్ఞానం గలదని ప్రజలు భావించే వారు. అల్లాహ్ (త) సులైమాన్ (అ) మరణం ద్వారా ఈ మూఢనమ్మకాన్ని ఖండించాడు ఇబ్నె జరీర్ మరియు ఇబ్నెహాతిమ్‌లు ఇబ్నె అబ్బాస్ ద్వారా ఇలా ఉల్లేఖించారు! ''సులైమాన్‌కు అతని మరణ సమయం ఆసన్నమయినదని తెలియజేయిబడింది అతను తన ప్రభువును తన మరణ విషయం జిన్నాతులకు తెలియనివ్వరాదని, దాని వల్ల ప్రజలు జిన్నాతులకు అగోచరజ్ఞానం లేదని తెలుసుకుంటార[illegible]న్నవించు కున్నారు. అతరువాత



అతను ఒక చేతి కర్ర సహాయంతో నమాజు చదవడం ప్రారంభించారు నమాజు స్థితిలోనే అతనికి మరణం సంభవించింది జిన్నాతులు తమ పనులలో నిమగ్నమయి ఉన్నారు చాలా కాలం వరకు వారికి ఈ విషయం తెలియలేదు. అల్లాహ్ ఆదేశానుసారం చీడపురుగు చేతికర్ర క్రింద భాగం నుండి తినివేసింది కర్ర పట్టు తప్పడంవల్ల సులైమాన్ శరీరం క్రింద పడింది అప్పుడు జిన్నాతులకు సులైమాన్ (అ) మరణించారని తెలిసింది అప్పుడు జిన్నాతులు ''మాకు అగోచర జ్ఞానమే కనుక ఉంటే ఇంతకాలం అజ్ఞానంలో పడి ఉండే వారం కాదు. అని విచారించారు.

(తైసీరుర్రహ్మాన్)

## దైవదూతలకు అగోచరజ్ఞానం లేదు.

**అబూజర్ గిఫారీ ఉల్లేఖన :–** ప్రవక్త (స) ఇలా తెలిపారు. ''నా ఇంటి పై కప్పు తెరువబడింది అప్పుడు నేను మక్కాలో ఉన్నాను. ఆతరువాత జిబ్రయీల్ దిగారు అతను నాగుండెను చీల్చి దాన్ని జమ్‌జమ్ జలంతో శుభ్ర పరిచారు. ఆ తరువాత ఒక బంగారు పళ్ళేం తెచ్చారు అది విశ్వాసం మరియు వివేకంతోనిండి ఉంది దాన్ని నా గుండెలో వేసారు ఆతరువాత మళ్ళీ నాగుండెను అతికించారు (దానిపైముద్రవేసారు). ఆతరువాత అతను నా చేయిపట్టుకొని నన్ను ఆకాశంవైపుకు తీసుకొని వెళ్ళారు, మేము మొదటి ఆకాశానికి చేరుకున్నాము. అది మూయబడి ఉంది అప్పుడు జిబ్రయీల్ ఆకాశ ద్వార పాలకునికి తెరువమని ఆదేశించారు. అతను మీరెవరు అని అన్నాడు జిబ్రయీల్ అని సమాధానం ఇవ్వ బడింది. దానికి అతను మీ వెంట ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించాడు. అప్పుడు జిబ్రయీల్ ''ముహమ్మద్ (స) నా వెంట ఉన్నారు'' అని అన్నారు ''అతను మళ్ళీ అతను పిలువబడ్డారా?'' అని అన్నాడు దానికి జిబ్రయీల్ 'అవును' అని సమాధానం ఇచ్చారు. అతను ద్వారం తెరిచాడు మేము మొదటి ఆకాశం పైకి వెళ్ళాము అక్కడ ఒక వ్యక్తి కూర్చొని ఉన్నాడు అతని కుడివైపు మానవుల గుంపులు ఉన్నాయి ఎడమవైపు కూడా మానవుల గుంపులు ఉన్నాయి. అతను తన కుడివైపు చూచి నవ్వుతున్నాడు, ఎడమవైపు చూచి విచారిస్తున్నాడు. అతడు నన్ను చూచి ''గొప్ప ప్రవక్త ఉన్నత సంతానం రండి'' ''అని అన్నారు నేను జిబ్రయీల్‌ను వీరెవరు అని అడిగాను దానికి అతను వీరు ఆదమ్ (అ) అని ఇరుప్రక్కల ఉన్నవారు వీరి సంతాన ఆత్మలనీ, వీరికి కుడివైపు ఉన్న వారు స్వర్గవాసులని, ఎడమ వైపు ఉన్న వారు నరకవాసులని, కుడివైపుచూసి నవ్వుతున్నారనీ, ఎడమవైపు చూసి ఏడుస్తున్నారనీ అన్నారు. అతరువాత జిబ్రయీల్ నన్ను తీసుకొని రెండవ ఆకాశంవైపు ఎక్కారు. అక్కడి ద్వార పాలకుడు కూడా మొదటి ఆకాశ ద్వార పాలకుడు ప్రశ్నించినట్టే ప్రశ్నించాడు చివరికి ద్వారం తెరువబడింది.

అనస్ (ర) ఇలా వివరించారు. ''అబూజర్ (ర) ఇలా తెలిపారు. ''ప్రవక్త (స) ఆకాశాల్లో ఆదమ్ (అ), ఇద్రీస్ (అ), మూసా (అ), ఇబ్రాహీమ్ (అ), ఈసా (అ) లను చూసారు. కాని ప్రతి ఒక్కరి గురించి ప్రస్తావించలేదు. కేవలం ఇలా అన్నారు. ''మొదటి ఆకాశంపై ఆదమ్ (అ) ని కలిసాను, ఆరవ ఆకాశం పై ఇబ్రాహీమ్ (అ) ని కలిసాను. అనస్ (ర) ఇలా అన్నారు. ''ప్రవక్త (స) ను తీసుకొని జిబ్రయీల్ (అ) ఇద్రీస్ (అ) వద్దకు వెళ్ళినపుడు ''ఉత్తమ ప్రవక్త. ఉత్తమ సోదరులు రండి ''అని అన్నారు వీరెవరని నేను జిబ్రయీలును అడిగాను. దానికి జిబ్రయీల్ వీరు ఇద్రీస్ (అ) అని అన్నారు. ఆతరువాత మేము మూసా (అ) ను కలిసాము అతను ''గొప్ప ప్రవక్త, ఉన్నత సోదరులు రండి ''అని స్వాగతం పలికారు. వీరెవరని నేడిగాను. దానికి జిబ్రయీల్ వీరు మూసా (అ) అని అన్నారు. ఆతరువాత నేను ఈసా (అ) ని కలిసాను. అతను కూడా ఉన్నత ప్రవక్త, ఉన్నత సోదరులు రండి ''అని స్వాగతం పలికారు. నేను జిబ్రయీల్‌ను వీరెవరు అని అడిగాను. అప్పుడు జిబ్రయీల్ వీరు ఈసా (అ) అని అన్నారు ఆతరువాత నేను ఇబ్రాహీమ్ (అ) ని కలిసాను. వారు కూడా గొప్ప ప్రవక్త, ఉన్నత కుమారులు రండి అని స్వాగతం పలికారు నేను జిబ్రయీల్‌ని వీరెవరు అని అడిగాను. దానిక అతను వీరు ఇబ్రాహీమ్ (అ) అని సమాధానం ఇచ్చారు.

**ఇబ్నెషిహాబ్ ఇలా అన్నారు!** ''నాకు అబూబకర్ బిన్ హాజ్మ్ ఇలా తెలిపారు. ''అబ్దుల్లా బిన్ అబ్బాస్ మరియు అబూవహబ్ ఆమిర్ బిన్ అబ్దె ఉమర్ ఇద్దరూ ఇలా అనేవారు! ''ప్రవక్త (స) ఇలా తెలిపారు! 'జిబ్రయీల్ నన్ను తీసుకొని ఒక ఎత్తైన ప్రదేశంపైకి చేరారు. అక్కడ నేను కలము వ్రాస్తున్న శబ్దం విన్నాను. ఇబ్నెహాజ్మ్ మరియు అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించారు. ''ప్రవక్త (స) ఇలా తెలిపారు. ఆతరువాత అల్లాహ్ (త) నా ఉమ్మత్ (ముస్లింసంఘం) పై 50 నమాజులు విధించాడు. ఈ ఆదేశాన్ని తీసుకొని నెను తిరిగి మూసావద్దకు వెళ్ళాను. అప్పుడు మూసా (అ) మీ సంఘానికి ఏమి ఆదేశించ బడింది. అని ప్రశ్నించారు. 50 నమాజులు అని నేనన్నాను. ''మీరు మళ్ళీ మీ ప్రభువు వద్దకు వెళ్ళండి, మీ సంఘం దీన్ని నిర్వర్తించలేదు. ''అని మూసా (అ) అన్నారు మళ్ళీ నేను అల్లాహ్ సన్నిధికి వెళ్ళి నమాజులు తగ్గించమని కోరాను. అల్లాహ్ కొన్ని నమాజులు తగ్గించారు. మళ్ళీ ముసావద్దకు వెళ్ళాను ముసా (అ) మళ్ళీ నీ ప్రభువు వద్దకు వెళ్ళు నీ సంఘం వీటిని నర్వర్తించలేదు. నేను మళ్ళీ అల్లాహ్ వద్దకు వెళ్ళాను కొన్ని నమాజులు తగ్గించబడ్డాయి. (ఈ విధంగా అనేక సార్లు జరిగింది) చివరిగా 5 నమాజులు విధిస్తున్నాను అయితే ఈ అయిదు నమాజులు 50 నమాజులకు సమానము. నావద్ద మాటమారదు. అని అల్లాహ్ సెలవిచ్చాడు. మళ్ళీ నేను మూసా వద్దకు వెళ్ళాను. అతను మళ్ళీ వెనక్కి



వెళ్ళు అని అన్నారు 'నాకు సిగ్గు వేస్తుందని నేను వెళ్ళనని అన్నాను. ఆతరువాత జిబ్రయీల్ నన్ను తీసుకొని బయలు దేరారు. చివరికి నన్ను సిద్‌రతుల్ మున్‌తహా వరకు చేర్చారు. దాన్ని రకరకాల రంగులు కప్పి వేసి ఉన్నాయి. అది ఏమిటో నాకు అర్థం కాలేదు. ఆతరువాత నన్ను స్వర్గంలోనికి తీసుకు వెళ్ళారు. అక్కడ నేను ముత్యాల నదులను చూసాను అక్కడి మట్టి అంతా ముష్క్‌మయంగా ఉంది. (బుఖారీ)

## ప్రవక్త (స) కు అగోచర జ్ఞానం ఉండేది కాదు.

1. ఒక వేళ ప్రవక్త (స) కు అగోచర జ్ఞానమే గనుక ఉంటే తాయిఫ్ వెళ్ళి ఉండేవారు కారు. ఎందుకంటే తాయిఫ్ ప్రజలు ప్రవక్త (స) ను తిరస్కరించారు. రాళ్ళతో కొట్టి గాయపరిచారు.
2. ఒకవేళ ప్రవక్త (స) కు అగోచర జ్ఞానమే గనుక ఉంటే ఉహద్ యుద్ధంలో ప్రవక్త (స) కూ, అనుచరులకూ నష్టం వాటిల్లి ఉండేది కాదు. 70 మంది అనుచరులు చనిపోయిఉండే వారు కారు.
3. ఒక వేళ ప్రవక్త (స) కు అగోచర జ్ఞానమే గనుక ఉంటే ఇఫ్క్ సంఘటనలో ప్రవక్త (స) మరియు అనుచరులు ఆందోళనకు గురయ్యే వారుకారు. అల్లాహ్ (త) దైవవాణి ద్వారా ఆయిషహ్ (ర) పరుశుద్ధురాలు అని ఆరోపించిన వారు అబద్ధాల కోరులని తెలియపరిచారు.

## మూసా (అ) కు అగోచర జ్ఞానం ఉండేది కాదు.

وَمَآ أَعْجَلَكَ
عَن قَوْمِكَ يَٰمُوسَىٰ ﴿٨٣﴾ قَالَ هُمْ أُو۟لَآءِ عَلَىٰٓ أَثَرِى وَ
عَجِلْتُ إِلَيْكَ رَبِّ لِتَرْضَىٰ ﴿٨٤﴾ قَالَ فَإِنَّا قَدْ فَتَنَّا
قَوْمَكَ مِنۢ بَعْدِكَ وَأَضَلَّهُمُ ٱلسَّامِرِىُّ ﴿٨٥﴾

83. ఓ మూసా! ఏవిషయం నిన్ను నీజాతి ప్రజల కంటే ముందుగా తొందరపాటుకు గురిచేసింది. 84. ఇలా అన్నాడు, ''వారు నా వెనుకనే వస్తున్నారు. నా ప్రభూ నీవు సంతోషించాలని నేనే త్వరగా నీసన్నిధికి చేరాను. 85. అలా అయితే విను, మేము నీకు పరోక్షంగా జాతి ప్రజలను పరీక్షకు గురిచేసాము. సామిరీ వారిని మార్గ భ్రష్టత్వానికి గురిచేసాడు.

అటు మూసా (అ) అల్లాహ్ పిలుపుమేరకు బయలు దేరారు. ఇటు వారి జాతి వెనుక ఉండి పోయింది మూసా (అ) కు కొంత దూరంలోనే ఉండేది. ఆవుదూడను ఆరాధించడం ప్రారంభించింది. కాని ఈ విషయం మూసా (అ) ఏ మాత్రం తెలియదు. అల్లాహ్ (త) మూసా (అ) ను మీ జాతి ఆవు దూడను ఆరాధిస్తుందనీ, మార్గ భ్రష్టత్వానికి గురి అయిందనీ తెలియపరిచాడు. మూసా (అ) సజీవంగా ఉండేవారు మూసా (అ) జాతి వారికి సమీపంగానే ఉండేది కాని మూసాకు తన జాతి పరిస్థితి ఏమాత్రం తెలిసి ఉండలేదు. మరి అలాంటప్పుడు సామాన్య మానవులైన అవ్‌లియాలకు అగోచరజ్ఞానం ఎలా ఉంటుంది? ప్రవక్త (స) కు అగోచరజ్ఞానం ఉండేది కాదు. మూసా (అ) కూ అగోచరజ్ఞానం ఉండేది కాదు. అలాంటప్పుడు అవ్‌లియాలు మరణించిన తరువాత కూడా వారికి అగోచజ్ఞానం ఎలా ఉంటుంది అవ్‌లియాలు ప్రవక్తలకన్నా గొప్పవారా.?

## మరణం ప్రతి ఒక్కరికీ, చివరికి ప్రవక్తలకు కూడా ఉంది

وَمَا مُحَمَّدٌ إِلَّا رَسُولٌ ۚ قَدْ خَلَتْ مِن قَبْلِهِ الرُّسُلُ ۚ أَفَإِن مَّاتَ أَوْ قُتِلَ انقَلَبْتُمْ عَلَىٰ أَعْقَابِكُمْ ۚ وَمَن يَنقَلِبْ عَلَىٰ عَقِبَيْهِ فَلَن يَضُرَّ اللَّهَ شَيْئًا ۗ وَسَيَجْزِي اللَّهُ الشَّاكِرِينَ ﴿١٤٤﴾

1. ముహమ్మద్ ఒక ప్రవక్త తప్పమరేమీకారు. అతనికి పూర్వం చాలా మంది ప్రవక్తలు గతించారు. అటువంటప్పుడు ఒక వేళ అతను మరణిస్తే లేదా హత్య చెయ్యబడితే మీరు వెనుకడుగు వేసి మరలి పోతారా? గుర్తుంచుకోండి, మరలి పోయేవాడు అల్లాహ్‌కు ఏమాత్రం నష్టం కలిగించలేడు కాని అల్లాహ్‌కు కృతజ్ఞత చూపే దాసులుగా జీవించే వారిని అయన తగు విధంగా ప్రతిఫలం ప్రసాదిస్తాడు. (ఆలిఇమ్రాన్ 144)

<u>వ్యాఖ్యానం :-</u> ముహమ్మద్ (స) కేవలం ప్రవక్త మాత్రమే. అంటే అతని బాధ్యత కేవలం సందేశ ప్రచారమే. మానవ సహజ లక్షణాలు లేకపోవటం, దైవగుణాలుకలిగి ఉండటం, శాశ్వత జీవితం కలిగి ఉండటం అతని బాధ్యత కాదు.

ఉహద్ యుద్ధంలో ఓటమికి గల కారణాల్లో అవిశ్వాసులు ప్రవక్త (స) వధించబడ్డారని అసత్య ప్రచారం చేయటంకూడా ఒక ముఖ్యకారణం.ముస్లిములు ఈ అసత్య ప్రచారం విని నిరాశకు గురయ్యారు. ధైర్యం కోల్పోయి వెనక్కు తగ్గారు. అప్పుడు ఈ వాక్యం



అవతరించింది. ప్రవక్తలు అవిశ్వాసుల చేతుల్లో వధించ బడటం లేదా మరణించటం అన్నేద్ది క్రొత్త విషయమేమీకాదు. గతించిన ప్రవకల్లో కూడా చాలా మంది వధించబడ్డారు మరణించారు. ప్రవక్త (స) పట్ల కూడా ఇవి సంభవిస్తే మీరు మీ ధర్మాన్నిత్యజిస్తారా? గుర్తుంచుకోండి! తన ధర్మాన్ని త్యజించినవాడు తనీ తానే నష్టానికి గురి చేసుకుంటాడు. అల్లాహ్‌కు ఏ మాత్రం నష్టం కలిగించలేడు. ప్రవక్త (స) మరణ సమయంలో ఉమర్ (ర) విపరీతమైన ఆవేశానికి గురై ప్రవక్త మరణాన్నే తిరస్కరించసాగారు. అప్పుడు అబూబకర్ (ర) వివేకంగా ప్రవర్తిస్తూ ప్రవక్త మెంబర్ ప్రక్కన నిలబడి ఈ వాక్యాలను పఠించసాగారు ఈవాక్యాలను విని ఉమర్ (ర) కూడా ప్రభావితులయ్యారు అంతే కాక ఈ వాక్యాలు ఇప్పుడుప్పుడే అవతరించ బడినట్లు ఊహించడం జరిగింది. అంటే నిలకడగా ఉంటూ సహనాన్నీ, పటిష్టతను ప్రదర్శిస్తూ అల్లాహ్ అను గ్రహాలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

كُلُّ نَفْسٍ ذَائِقَةُ الْمَوْتِ ۖ ثُمَّ إِلَيْنَا تُرْجَعُونَ ﴿٥٧﴾

2. ప్రతి ప్రాణి మరణాన్ని రుచి చూడ వలసి ఉన్నది. ఆ తరువాత మీరందరూ మా వైపునకే మరలింపబడతారు. (అల్ అన్ కబూత్ - 57)

<u>వ్యాఖ్యానం :-</u> అంటే ప్రతిప్రాణికీ చావు రావటం తప్పనిసరి. మీరు ఇక్కడి నుండి వలసపోయినా, పోకున్నా, చావు తప్పకుండా వస్తుంది. జన్మభూమికి, బంధు మిత్రులకు దూరం కావటం మీరు కష్టంగా భావించరాదు.

మీరు ఎక్కడున్నా. మరణం తప్పకుండా వస్తుంది. అయితే అల్లాహ్‌ను ఆరాధిస్తూ మరణిస్తే పరలోక అనుగ్రహాలనూ, ప్రసాదాలనూ పొందగలరు. అందువల్లే మరణానంతరం అల్లాహ్ వద్దకు వెళ్ళాలి.

3. إِنَّكَ مَيِّتٌ وَإِنَّهُم مَّيِّتُونَ ﴿٣٠﴾ ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ عِندَ رَبِّكُمْ تَخْتَصِمُونَ ﴿٣١﴾

ఓ ప్రవక్తా! నీవూ మరణిస్తావు, వారూ మరణిస్తారు. (అజ్జుమర్ - 30)

<u>వివరణ :-</u> అంటే ఓ ప్రవక్తా! మరణంమీకూ సంభవిస్తుంది, మీ శత్రువులకూ సంభవిస్తుంది మీరందరూ మరణానంతరం మావద్దకు తప్పకుండా వస్తారు.

4. كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ﴿٢٦﴾...

భూమిపై ఉన్న ప్రతి వస్తువూ నాశనమై పోయేదే. (అర్రహ్మాన్ - 26)

వివరణ :- ఆదమ్ (అ) అల్లాహ్ ప్రవక్త. మానవులందరికీ తండ్రి వారికే మరణం సంభవించినపుడు ఇతరులెలా శాశ్వతజీవితం పొందగలరు. తండ్రి చనిపోతే పుత్రుడెలా చావకుండా ఉంటాడు నూహ్, హూద్, సాలిహ్, ఇబ్రాహీమ్, మూసా మరియు మన ప్రవక్త (స) లాంటి వారే మరణిస్తే అవ్‌లియాలు ఎందుకు మరణించరు. ప్రాణులకు జీవన్మరణాలు తప్పవు జంతువులు, పక్షులు, కీటకాలు, మానవులు జన్మిస్తున్నారు మరణిస్తారు కూడా అటువంటప్పుడు చని పోయిన అవ్‌లియాల సమాధుల వద్ద వెళ్ళి సహాయంకోరటం మహా అపరాధం కాదా ఎందుకంటే మరణించినవారు వినలేరు, మాట్లాడలేరు లాభం చేకూర్చలేరు. ఒక్క అల్లాహ్ మాత్రమే నిత్యసజీవుడు. అల్లాహ్ మాత్రమే మనకు సహాయంచేసాడు, చేస్తున్నాడు, చేస్తాడు.

## అల్లాహ్ ఒక్కడే సర్వశక్తివంతుడు.

ఏకదైవారాధనకు మొదటిది, ప్రధానమైనది అయినటువంటి విషయం ఏమిటంటే విశ్వాన్నీ మరియు విశ్వంలోని ప్రతి వస్తువునూ సృష్టించినవాడు ఒక్కడే అని, ఆ ఒక్కడూ అల్లాహ్ మాత్రమే అని విశ్వసించాలి. సృష్టితాల్లోని ఎవరినైనా, దైవదూతలనైనా, నక్షత్రాలనైనా, గతించినవారైనా, వీరు సర్వశక్తులు కలిగి ఉన్నారని భావించటం ఏకదైవారాధనకు వ్యతిరేకం.

ప్రాపంచిక జీవితంలో మానవులు తమ అజ్ఞానంవల్ల, అంధత్వం వల్ల, తిరస్కారం వల్ల ఈ వాస్తవాన్ని గ్రహించక పోతే, తీర్పుదినం నాడు ఈవాస్తవం కళ్ళకు కట్టినట్లు స్పష్టంగా కనబడుతుంది వారు తమకళ్ళతో తామే చూసుకుంటారు. ఎవరిని వారు బలవంతులుగా, శక్తిగలవారుగా భావించే వారో వారే అత్యంత బలహీనులుగా కనబడతారు. వీరిచే పూజించబడిన వారు కూడా వీరితో ఎటువంటి సంబంధం లేనట్లుగా ప్రవర్తిస్తారు. ఎటువంటి మొహమాటం లేకుండా మీరు అల్లాహ్‌కు సాటి కల్పించే వారు, మీతో మాకు ఎటువంటి బాంధవ్యమూ లేదు. మాకు శక్తులు ఉన్నాయని గానీ, అధికారాలు ఉన్నాయిని గాని మేము మీతో ఏనాడూ అనలేదు, ఇదంతా మీరు కల్పించుకున్నారు. సర్వశక్తి యుక్తులూ కేవలం అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ లేవు అని అంటారు.

...أَنَّ الْقُوَّةَ لِلَّهِ جَمِيعًا...

సర్వ శక్తులూ, అధికారాలూ అల్లాహ్ గుప్పెట్లోనే ఉన్నాయి. (అల్‌బఖరహ్ - 165)



## అల్లాహ్ ఒక్కడే ఈ విశ్వానికి పాలకుడు, పోషకుడు, నిర్వాహకుడు.

విశ్వ పరిపాలన పెత్తనం అంతా అల్లాహ్ చేతుల్లోనే ఉంది. మరో విధంగా చెప్పాలంటే ఆయనే పాలకుడు, పోషకుడు, నిర్వాహకుడు. అయితే ఈ పరిపాలనలో, సంరక్షణలో, నిర్వహణలో ఆయనకు ఎవరూ సహాయకులుగానీ, సహవర్తులుగానీ లేరు. అంతే కాక అల్లాహ్ (త) తన సృష్టిలోని ఎవరినీ భాగస్వాములుగా నియమించనూ లేదు. అందువల్ల సృష్టించడమూ, పాలించడమూ కేవలం అల్లాహ్ చేతుల్లోనే ఉంది

إِنَّ رَبَّكُمُ اللَّهُ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَ
الْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوَىٰ عَلَى الْعَرْشِ يُغْشِي اللَّيْلَ
النَّهَارَ يَطْلُبُهُ حَثِيثًا وَالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُومَ مُسَخَّرَاتٍ
بِأَمْرِهِ ۗ أَلَا لَهُ الْخَلْقُ وَالْأَمْرُ ۗ تَبَارَكَ اللَّهُ رَبُّ الْعَالَمِينَ ﴿٥٤﴾

వాస్తవం ఏమిటంటే మీ ప్రభువు అల్లాహ్ యే ఆకాశాలనూ, భూమినీ ఆరుదినాలలో సృష్టించాడు. తరువాత తన రాజ్యపీఠాన్ని అలంకరించాడు రాత్రిని పగటి పై కప్పివేస్తాడు పగలు రాత్రి వెంట పరుగులు తీస్తూ ఉంటుంది మరియు ఆయన సూర్యుణ్ణి, చంద్రుణ్ణి నక్షత్రాలనూ పుట్టించాడు. అన్నీ ఆయన ఆదేశానికి కట్టు బడి ఉన్నాయి. గుర్తుంచుకోండి సృష్టించటం ఆయనకే చెందుతుంది. దానిపై ఆధిపత్యమూ ఆయనదే అల్లాహ్ అనంతమైన శుభాలు కలవాడు. సకల లోకాలకూ ప్రభువు, స్వామి. (అల్ ఆరాఫ్ - 54)

## అల్లాహ్‌యే కష్టాలను తొలగించేవాడు, ఆపద్బాంధవుడు.

సృష్టించటంలోనూ, పాలించటంలోనూ, నిర్వహించటంలోనూ, సంరక్షించటంలోనూ ఇతరులెవ్వరికీ ఎటువంటి పాత్ర లేనప్పుడు మానవుల కష్టాలను, ఆపదలను, దుఃఖాలను తొలగించే బాధ్యత కూడా అల్లాహ్ పైనే ఉండాలి అందువల్ల తప్పుని సరిగా ఆయన్నే విన్నవించుకోవాలి ఆయన్నే వేడుకోవాలి అల్లాహ్‌ను వదలి ఇతరులను సహాయం కొరకు వేడుకునేవారు వారిని అల్లాహ్‌కు సాటి కల్పిస్తున్నారు. అయితే వాస్తవం దీనికి భిన్నంగా ఉంది.

ఖుర్‌ఆన్‌లో ''వలీ'' అనే పదం ఉపయోగించబడింది ఇంకా చాలా చోట్ల అల్లాహ్ మాత్రమే మానవుల వలీ అని పేర్కొనబడింది. ఇంతస్పష్టంగా తెలియపరచినా, చాలామంది మానవులు అల్లాహ్ భక్తులను వలీలు (కార్యసాధకులు)గా భావిస్తున్నారు. వీరు నిస్సందేహంగా మార్గభ్రష్టత్వానికి పాల్పడుతున్నారు. దీన్ని గురించి అల్లాహ్ (త) ఆదేశాలను చూడండి.

وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿١٠٧﴾

1. ఆయన తప్ప, మిమ్మల్ని సంరక్షించేవారు, మీకు సహాయం చేసేవారు మరెవ్వరూ లేరనేది మీకు తెలియదా? (అల్ బఖరహ్ - 107)

قُلْ اَغَيْرَ اللّٰهِ اَتَّخِذُ وَلِيًّا

فَاطِرِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَهُوَ يُطْعِمُ وَلَا يُطْعَمُ ؕ

2. ఇలా పలుకు ''భూమా   శాల సృష్టికర్త, ఉపాధి ప్రదాత, ఉపాధి గ్రహీత కాని అల్లాహ్‌ను కాదని నేను మరెవరినైనా సంరక్షకుడుగా చేసుకోవాలా?'' (అల్ అన్ఆమ్-14)

اَفَحَسِبَ الَّذِيْنَ كَفَرُوْٓا اَنْ يَّتَّخِذُوْا

عِبَادِيْ مِنْ دُوْنِيْٓ اَوْلِيَآءَ ؕ اِنَّآ اَعْتَدْنَا جَهَنَّمَ لِلْكٰفِرِيْنَ نُزُلًا ﴿١٠٢﴾

3. ఈ తిరస్కారులు నన్ను కాదని, నా దాసులను తమ కార్యసాధకులుగా చేసుకునే సంకల్పం కలిగి ఉన్నారా? ఇటువంటి అవిశ్వాసుల కొరకు మేము నరకాన్ని సిద్ధపరచి ఉంచాము. (అల్‌కహఫ్ - 102)

مَثَلُ الَّذِيْنَ اتَّخَذُوْا

مِنْ دُوْنِ اللّٰهِ اَوْلِيَآءَ كَمَثَلِ الْعَنْكَبُوْتِ ۚ اِتَّخَذَتْ بَيْتًا ؕ وَ

اِنَّ اَوْهَنَ الْبُيُوْتِ لَبَيْتُ الْعَنْكَبُوْتِ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿٤١﴾

4. అల్లాహ్‌ను కాదని ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నవారు సాలెపురుగును పోలి ఉన్నారు. అది ఒక ఇల్లు కట్టుకుంటుంది. అందరి ఇళ్ళ కంటే అతి బలహీనమైనది సాలెపురుగు ఇల్లే. వారికి ఈ వాస్తవం తెలిస్తే ఎంత బాగుంటుంది! (అల్ అన్‌కబూత్-41)

قُلْ اَفَاتَّخَذْتُمْ مِّنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ لَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ نَفْعًا وَّلَا ضَرًّا ؕ

5. ఇలా పలుకు ''మీరు ఆయనను వదలి, తమ సొంత విషయాలలో కూడా లాభనష్టాల



అధికారం లేనటువంటి వారినా మీరు మీ కార్యాలు నేరవేర్చేవారుగా ఎన్నుకున్నారు.? (అర్రఅద్ - 16)

ఇది ఎంత విచారకరమైన విషయం ఖుర్ఆన్ యొక్క స్పష్టమైన ఆదేశాలు ముందు ఉండగా ముస్లిముల్లోని అధికశాతం మంది పుణ్యపురుషులను కష్టాలను తొలగించేవారుగా, ఆపద్బాంధవులుగా భావిస్తున్నారు. ఈ విషయంలో భారతదేశముస్లిముల ఆలోచనా సరళిని ఈ క్రింది వాక్యాల ద్వారా అర్థం చేసుకోవచ్చు.

''బాగ్దాద్ చేరిన వెంటనే అన్నిటికంటే ముందు నేను షేఖ్ అబ్దుల్ ఖాదర్ జీలానీ సమాధిని దర్శించడానికి వెళ్ళాను. నాతో పాటు ఇద్దరు భారతీయ ముస్లిమేతర పత్రికా విలేకరులు, ఒక పాకిస్తానీ పత్రికా విలేకరి కూడా ఉన్నారు. ఈ ముగ్గురూ నా బలవంతం వల్ల షేఖ్ సమాధివద్దకు వచ్చారు. నావల్ల వారి సమయం వృధా అవుతుందని వారు భావించారు. కాని ఈ షేఖ్ దర్శనం రేపు వారి ప్రాణాల్ని రక్షిస్తుందని వారికేం తెలుసు.''

ఆతరువాత ఒక సంఘటన గురించి పేర్కొన బడింది. అదేమిటంటే పత్రికావిలేకరుల వాహనంపై నుండి అనుకోకుండా ఒక ఇరాకీటాంక్ వెళ్ళింది ఫలితంగా ఒక పత్రికావిలేకరి మరణించాడు కొందరు తీవ్రంగా గాయపడ్డరు. అయితే షేఖ్ సమాధిని సందర్శించిన పత్రికావిలేకరులకు చిన్నగాయమైనా తగలలేదు. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ భారతీయ ముస్లిం పత్రికావిలేకరి ఇలా పేర్కొన్నాడు.

''భారత్‌కు చెందిన పత్రికావిలేకరులకు ఏమాత్రం గాయం కూడా తగలలేదు వారు ''షేఖ్ సమాధిని దర్శించిన ఫలితంగా మనం క్షేమంగా ఉన్నాము ''అని భావించారు. ఆతరువాత వారు అక్కడ ఎన్ని రోజులు ఉన్నారో అన్ని రోజులు షేఖ్ సమాధి వద్దకు దర్శించేందుకు వెళ్ళేవారు.

బుద్ధిమంతులారా గుణపాఠం నేర్చుకోండి!

## అల్లాహ్ పై నమ్మకం

తౌహీద్ (ఏకదైవారాధన) ఆవశ్యకతల్లో నమ్మకం కూడా ఒక ప్రధానమైన ఆవశ్యకత మరో విధంగా చెప్పాలంటే ఇది తౌహీద్‌కి ఆత్మవంటిది. తవక్కుల్ (నమ్మకం) గురించి ధార్మిక పండితుల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి. సూఫీలు మాత్రం ప్రయత్నించకపోవటం, వనరులు ఉండక పోవటంగా భావిస్తున్నారు. అయితే ధార్మిక పండితులవద్ద తవక్కుల్‌లో, ప్రయత్నంలో ఎటువంటి వ్యత్యాసమూలేదు. పైగా ఖుర్ఆన్ మరియు హదీసుల వెలుగులో, ప్రయత్నించటం, వనరులు విని యోగించటం ప్రతివిశ్వాసికి తప్పనిసరి. అయితే ఆ ప్రయత్నం ఫలించడం, ఫలించక పోవడం పట్ల అల్లాహ్‌పై నమ్మకం కలిగి ఉండాలి. రండి! దీన్ని గురించి ఖుర్ఆన్ ఏమి ఆదేశిస్తుందో చూద్దాం.

ఖుర్‌ఆన్‌లో అనేకచోట్ల అల్లాహ్ పై నమ్మకం కలిగి ఉండుట విశ్వాసంలోని ఒక భాగమని, అది లేకుండా విశ్వాసం పరిపూర్ణంకాదని, ముస్లిమ్ అని అనలేమని ఉపదేశించబడింది ఒక చోట ఇలా ఆదేశించడం జరిగింది.

رب المشرق والمغرب لا إله إلا هو فاتخذه وكيلا ﴿٩﴾

1. ఆయన తూర్పు పడమరలకు స్వామి, ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. కనుక నీవు నీవ్యవహారాలకు ఆయన్నే బాధ్యుడుగా చేసుకో (అల్ ముజ్జమ్మిల్ - 9)

قل هو ربي لا إله إلا هو عليه توكلت وإليه متاب ﴿٣٠﴾

2. ఇలా పలుకు ''ఆయనే నా ప్రభువు. ఆయన తప్ప మరొక దేవుడు లేడు. ఆయన్నే నేను నమ్ముకున్నాను. మరియు ఆయనే నా గమ్యస్థానం. (అర్రఅద్ - 30)

وقال موسى يا قوم إن كنتم آمنتم بالله .....

فعليه توكلوا إن كنتم مسلمين ﴿٨٤﴾

3. మూసా తన జాతివారి తో ఇలా అన్నాడు. ''ప్రజలారా! మీకు నిజంగానే అల్లాహ్ పై విశ్వాసం ఉండి, ఆయన పట్ల మీరు విధేయులే అయితే, ఆయన్నే నమ్మండి. (యూనుస్-84)

పైన పేర్కొనబడిన వాక్యాల్లో ఆయన్నే నమ్ముకోవాలని ఆదేశించబడింది.

అల్లాహ్‌యే సర్వాధికారి, పాలకుడు అనేది వాస్తవం. అందువల్ల ప్రతి విశ్వాసి అల్లాహ్‌నే సర్వాధికారిగా, పాలకుడుగా భావించాలి ఆయన్నే ప్రధాన కార్య నిర్వాహకుడుగా భావిస్తూ, వ్యక్తిగత జీవితంలోనూ, సామూహిక జీవితంలోనూ, ఆయన సూచించిన చట్టాలనే, ఆదేశాలనే, ఆజ్ఞలనే పాలించాలి, అనుసరించాలి. ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల దీని ప్రాముఖ్యతను గురించి పేర్కొనడం జరిగింది ఒకచోట ఇలా ఆదేశించబడింది.

......... أفحكم .........

الجاهلية يبغون ومن أحسن من الله حكما لقوم يوقنون ﴿٥٠﴾

జ్ఞానము లేని తీర్పు కావాలని కోరుకుంటున్నారా? కాని అల్లాహ్ పట్ల నమ్మకం గల వారి వద్ద అల్లాహ్ కంటే గొప్ప తీర్పు ఇచ్చేవాడెవడూ లేడు. (అల్‌మాయిదహ్ - 50)



ఇంకోచోట ఇలా ఆదేశించాడు:-

إن الحكم إلا لله أمر ألا تعبدوا إلا إياه

ذلك الدين القيم ولكن أكثر الناس لا يعلمون ﴿٤٠﴾

పాలించే అధికారం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. మీరు ఆయనను తప్ప ఇతరులెవ్వరినీ ఆరాధించ కూడదని ఆయన ఆజ్ఞాపించాడు. ఇదే పరిశుద్ధమైన, సరియైన జీవిత విధానం. కాని చాలా మందికి ఈ విషయం తెలియదు. (యూసుఫ్ - 40)

మరోచోట ఇలా ఆదేశించబడింది :

ومن لم يحكم بما أنزل الله فأولئك هم الكافرون ﴿٤٤﴾

ومن لم يحكم بما أنزل الله فأولئك هم الظالمون ﴿٤٥﴾

وليحكم أهل الإنجيل بما أنزل الله فيه ومن

لم يحكم بما أنزل الله فأولئك هم الفاسقون ﴿٤٧﴾

అల్లాహ్ అవతరింపజేసిన చట్టం ప్రకారం తీర్పు చెయ్యనివారే అవిశ్వాసులు.

అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చెయ్యనివారే దుర్మార్గులు.

ఇంజీలు గ్రంధప్రజలు దానిలో అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చెయ్యాలి. అయితే అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చెయ్యని వారే హద్దులు దాటినవారు. (అల్‌మాయిదహ్ 44 - 47)

అంటే అల్లాహ్ గ్రంధంలోని ఆదేశాల ప్రకారం తీర్పు చెయ్యని వారు, ఆచరించని వారు, జీవితాన్ని సరిదిద్దు కోని వారు, తమ వ్యవహారాలను పరిష్కరించుకోని వారు అవిశ్వాసులనీ దుర్మార్గులనీ, పై వాక్యాల్లో పేర్కొనటం జరిగింది.

అవిశ్వాసి అంటే అల్లాహ్ ఆజ్ఞలను, ఆదేశాలను తిరస్కరించేవాడు, ధిక్కరించేవాడు. అవిశ్వాసి తన తిరస్కారం, ధిక్కారం వల్ల ''నేను కృతఘ్నుడ్ని'' అని నిరూపించుకుంటాడు. అల్లాహ్ చట్టం కంటే గొప్ప చట్టం ఇంకెవరిదీ కాజాలదు.

దుర్మార్గుడు అంటే అల్లాహ్ ఆజ్ఞలు, ఆదేశాలూ ఉండగా ఇతరుల అభిప్రాయాలను, ఆలోచనలను, చట్టాలుగా భావిస్తాడు అంతే కాక తన్నుతాను దుర్మార్గానికి గురి చేసుకుంటాడు. ఇతరులనూ దానికి మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు.

దుర్మార్గం, హింస అంటే, ఒక వస్తువును దాని స్థానానికి బదులు మరో స్థానంలో పెట్టటం అని అర్థం. అల్లాహ్ చట్టాలనూ ఆదేశాలనూ, అజ్ఞలనూ పాలించే బదులు. మానవ చట్టాలను పాలించటం, గౌరవించటం, ఇంతకంటే దుర్మార్గం, హింస మరింకేదైనా ఉందా?

ఖుర్ఆన్‌లో స్పష్టమైన ఆదేశాలు, చట్టాలు ఉన్నప్పటికీ ఒక విశ్వాసి అల్లాహ్ తప్ప మరోపాలకుడు ఉన్నాడని, మరోచట్టం ఉందని భావించటం ఎంత మాత్రం తగదు.

## అల్లాహ్‌యే సర్వాధికారి అనటానికి సాక్ష్యం:

బాహ్య ప్రపంచంలో అంటే సామాజిక జీవితంలో, రాజకీయ జీవితంలో, మానవుడే పాలకుడుగా, అధికారిగా కనబడతాడు. కాని అల్లాహ్‌యే సర్వాధికారి, విశ్వపాలకుడు అనేది వాస్తవం. అయితే మానవునికి ఇవ్వబడిన పరిపాలన, అధికారాలు తాత్కాలికమైనవి, అల్లాహ్ ప్రసాదించినవి. ఈ వాస్తవాన్ని ఎరుగని అజ్ఞాన మానవుడు తానే అధికారి నని, పాలకుడని భావిస్తూ చాలా పెద్ద పొరపాటుకు గురవుతున్నాడు. ఇంకా మానవుల నైతిక, సామాజిక, రాజకీయ జీవితానికి తానే మూలమని భావిస్తున్నాడు. ఇంకో విధంగా భూమిపై లభించిన అధికారం, బుద్ధిజ్ఞానాలు, వనరులు మానవునికి దైవం ప్రసాదించినవి కావని, అవి తన తెలివితేటలఫలితం అని భావిస్తున్నాడు ఇవన్నీ తన బలం, అధికారం, సైన్యం వల్ల లభించాయనే దురాలోచనలో పడిఉన్నాడు. అంటే మానవుని వద్ద అధికార పీఠమే అన్నిటికీ మూలకారణం.

ఇవన్నీ దైవ అనుగ్రహాలని, ఆయనే వీటిని మన కోసం సృష్టించాడని, ఆయన పేరే అల్లాహ్ అని వీరికి తెలియదు. ప్రసాదించటం, తీసుకోవటం, అల్లాహ్ చేతుల్లోనే ఉంది. ప్రపంచంలో మనం చూస్తూనేఉన్నాం, తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు ఉన్నప్పటికీ ఒకవ్యక్తి అకస్మాత్తుగా అధికారపీఠం నుండి తలగించబడతాడు.

వాస్తవం ఏమిటంటే మానవుని అభివృద్ధికి, పతనానికి, బలానికి, బలహీనతకు కారకుడు మానవుడు కాదు. ఆసృష్టికర్త తనకిష్టమైన వారికి ప్రసాదిస్తాడు. తాను కోరిన వారి నుండి అనుగ్రహాలను లాక్కుంటాడు. ఖుర్ఆన్‌లో ఈ వాస్తవం ఈ విధంగా పేర్కొన బడింది.



قُلِ اللّٰهُمَّ مٰلِكَ الْمُلْكِ تُؤْتِى الْمُلْكَ مَنْ تَشَآءُ وَتَنْزِعُ الْمُلْكَ
مِمَّنْ تَشَآءُ ۡ وَتُعِزُّ مَنْ تَشَآءُ وَتُذِلُّ مَنْ تَشَآءُ ؕ بِيَدِكَ الْخَيْرُ ؕ
اِنَّكَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿٢٦﴾

ఇలాపలుకు: ''ఓ అల్లాహ్! విశ్వ సామ్రాజ్యాల ప్రభూ! నీవు కోరినవారికి ప్రభుత్వాధికారాన్ని ప్రసాదిస్తావు. నీవు కోరిన వారి నుండి దాన్ని లాక్కుంటావు. నీవు కోరిన వారికి గౌరవాన్ని ప్రసాదిస్తావు. నీవు కోరిన వారిని పరాభవంపాలు చేస్తావు. శుభాలు నీ అధీనంలో ఉన్నాయి. నిస్సందేహంగా ప్రతి విషయాన్ని గురించి నకే అధికారం ఉంది.
(ఆలి ఇమ్రాన్ - 26)

అధికారాల, రాజ్యాల, పతనాలకు సంబంధించిన గుణపాఠాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. అయితే ఇక్కడ మేము కేవలం ఈజిప్టు రాజా ఫిర్ఔన్ గురించి పేర్కొంటాము. ప్రపంచంలోని ఇతర రాజుల మాదిరిగానే ఫిర్ఔన్ కూడా తానే సర్వాధికారినని, తానే ప్రభువునని, తనకు ఎదురు, లేదనే అనుమానంలో పడి ఉండేవాడు. దీన్ని ఖండిస్తూ ఖుర్ఆన్, ఇలా ఆదేశిస్తుంది.

وَنَادٰى فِرْعَوْنُ فِىْ قَوْمِهٖ قَالَ يٰقَوْمِ اَلَيْسَ لِىْ مُلْكُ مِصْرَ
وَهٰذِهِ الْاَنْهٰرُ تَجْرِىْ مِنْ تَحْتِىْ ۚ اَفَلَا تُبْصِرُوْنَ ﴿٥١﴾

ఒక రోజు ఫిర్ఔన్ తన జాతివారి మధ్య ఇలా ప్రకటించాడు, ''ఓ ప్రజలారా! ఈజిప్టు సామ్రాజ్యం నాది కాదా, ఈ కాలువలు నా క్రింద ప్రవహించటం లేదా? మీకు కనిపించటం లేదా.
(అజ్జుఖ్రుఫ్ - 51)

ఈ మైకంలో పడి ఫిర్ఔన్ తానే సర్వాధికారినని, ఇతరులెవరూ పాలకులు కారని, గర్వంతో విర్రవీగేవాడు. ఇలాంటి ఫిర్ఔన్ వద్దకు మూసా (అ) విశ్వ ప్రభువు సందేశం తీసుకొని వెళ్ళారు. వాడు అతన్ని ధిక్కరిస్తూ, హేళన చేస్తూ ఇలా అన్నాడు.

وَقَالَ فِرْعَوْنُ
يٰۤاَيُّهَا الْمَلَاُ مَا عَلِمْتُ لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرِىْ ۚ فَاَوْقِدْ لِىْ

يٰهَامٰنُ عَلَى الطِّيْنِ فَاجْعَلْ لِّيْ صَرْحًا لَّعَلِّيْٓ اَطَّلِعُ اِلٰٓى
اِلٰهِ مُوْسٰى ۙ وَاِنِّيْ لَاَظُنُّهٗ مِنَ الْكٰذِبِيْنَ ﴿٣٨﴾

ఫిర్ఔన్ ఇలా అన్నాడు, ''సభికులారా! నేను కాక మీకు మరొక దేవుడెవడైనా, ఉన్నా డేమో, నేను ఎరుగను. హామాన్! ఇటుకలను కాల్చి నాకొరకు ఒక ఎత్తైన కట్టడాన్ని నిర్మించు. దానిపైకి ఎక్కి నేను మూసాదేవుణ్ణి చూస్తాను. నేను అతణ్ణి అసత్యవాదిగా పరగణిస్తున్నాను.''. (అల్ ఖసస్ - 38)

అంతే కాక అవమానం, పరిహాసంతో ముగించక, నాతప్ప ఇతరులెవరినీ పాలకులుగా భావిస్తే నిన్ను నేను చెరసాలలో బంధిస్తానని హెచ్చరించాడు.

قَالَ لَىِٕنِ اتَّخَذْتَ اِلٰهًا غَيْرِيْ لَاَجْعَلَنَّكَ مِنَ الْمَسْجُوْنِيْنَ ﴿٢٩﴾

ఫిర్ఔన్ ఇలా అన్నాడు, ''నీవు నన్ను కాదని మరెవరినైనా ఆరాధ్యుడుగా భావిస్తే, నిన్ను నేను జైల్లో బంధిస్తాను. (అష్షుఅరా - 29)

కాని ఫిర్ఔన్నూ, వాడి సైన్యాన్నీ అల్లాహ్ (త) ముంచివేసినపుడు వాడి అధికార గర్వం అంతా తునాతునకలు అయిపోయింది. ఈ విశ్వానికి ఒక ప్రభువు ఉన్నాడని, తానుకానని, ఆయనే అల్లాహ్ అని అప్పుడు తెలిసింది మునిగిపోతున్నప్పుడు వాస్తవాన్ని ఈవిధంగా స్వీకరించాడు.

قَالَ اٰمَنْتُ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّا الَّذِيْٓ اٰمَنَتْ بِهٖ بَنُوْٓا اِسْرَاۤءِيْلَ وَ
اَنَا مِنَ الْمُسْلِمِيْنَ ﴿٩٠﴾ اٰۤلْـٰٔنَ وَقَدْ عَصَيْتَ قَبْلُ وَكُنْتَ مِنَ
الْمُفْسِدِيْنَ ﴿٩١﴾

''ఇస్రాయీలు సంతతివారు విశ్వసించిన దేవుడే నిజమైన దేవుడనీ అనీ, ఆయన తప్ప మరోక దేవుడు లేడనీ, నేను విశ్వసించాను నేను కూడా విధేయతతో శిరస్సు వంచే వారిలోని వాడినే,'' ''ఇలా సమాధానం ఇవ్వ బడింది. ''ఇప్పుడు విశ్వసిస్తున్నావా! వాస్తవానికి నీవు అవిధే యత చూపేవాడివి, ఇంకా కల్లోలాన్ని రేకెత్తించేవాడివి.
(యూనుస్ - 90,91)



## బహుదైవారాధన (షిర్క్)

షిర్క్ అంటే బహుదైవారాధన. బహుదైవారాధన పాపాలన్నింటి కన్నా పెద్దపాపం. షిర్క్ రెండు రకాలు. 1. షిర్కె అక్బర్ అంటే చాలాపెద్ద షిర్క్. పైన చెప్పుకున్న ఏకదైవారాధన (తౌహీద్)కు సంబంధించిన మూడు రకాలలో (ఉలూహియత్, రుబూబియత్, అస్మా వసిఫాత్) మూడింటిలో లేదా ఏదో ఒకదానిలో దేవునికి సాటి కల్పించడాన్ని షిర్కె అక్బర్ అంటారు. ఇలా దేవునికి సాటి కల్పించిన వాడిని బహుదైవారాధకుడు అంటారు. బహుదైవారాధనకు పాల్పడిన వ్యక్తి స్వయంగా పశ్చాత్తాపపడితే తప్ప అల్లాహ్ క్షమించడు. బహుదైవారాధన వల్ల శాశ్వతంగా నరకశిక్షకు గురిఅవుతాడు.

2. షిర్కె అస్గర్, అంటే చిన్న షిర్క్. ఇది కూడా రెండు రకాలు. 1, అల్లాహ్ పేరగాక ఇతరుల పేర ప్రమాణం చేయడం. ఏదైనా పనికి సంబంధించి, అల్లాహ్‌తో పాటు ఫలానా వాళ్ళు ఉండకపోతే అ పని జరిగిఉండేది కాదని భావించడం, కష్టాల నుంచి విముక్తి కోసం తాఎత్తులు, తావీజులు కట్టుకోవడం వగైరా పనులను షిర్కెఖఫీ అంటే సంకల్పంలో షిర్క్ అని అంటారు. ప్రదర్శనాబుద్ధితో, పేరు ప్రతిష్టల కోసం లేదా ప్రాపంచిక లక్ష్యం కోసం చేసే అచరణలు ఈరెండు విధముల షిర్కె అస్గర్ వల్ల మనిషి ఇస్లాం పరిధి నుండి బహిష్కృతుడు కాడు. కాని అతని విశ్వాసం ప్రభావితమై పోతుంది.

**షిర్కె అక్బర్‌కు దారితీసే కారణాలు:**

1. అల్లాహ్‌కు సాటికల్పించే పదాలు పలుకడం. ఉదాహరణకు దేవుడు, అయనతో పాటు ఫలానా వారు లేకపాతే, లేదా దేవుడు అయనతో పాటు ఫలానా వారు తలచి ఉండకపాతే ఫలానా పని అయ్యేది కాదని భావించటం.
2. అల్లాహ్ పేరుతోగాక ఇతరుల పేరుతో ప్రమాణం చేయడం.
3. అచరణల్లో చూప్పుగోలును కలిగి ఉండటం.
4. సమాధులను అరాధనాస్థలాలుగా చేసుకోవటం
5. మస్జిదుల్లో సమాధులు నిర్మించటం.
6. స్మశానాల్లో సమాధులపై, మస్జిదులు నిర్మించటం.
7. సమాధుల వద్ద, సమాధులకు ఎదురుగా నమాజు చేయటం.

8. సమాధుల పట్ల అతిగా ప్రవర్తించటం. సమాధులను ఎత్తుగా చేయడం, వాటిపై శిలాఫలకాలు పెట్టడం, వాటిపై గోపురాలు కట్టడం. అక్కడ ఉరుసులు, మేలాలు చేయడం, స్త్రీలను అక్కడ సమీకరించడం.

9. మస్జిదె హరామ్, మస్జిదే నబవి, మస్జిదె అక్సాలు తప్ప ఇతర ప్రదేశాలకు పుణ్యంకోసం, దైవప్రసన్నత కోసం యాత్ర చేయడం.

10. సజ్జనుల పట్ల అతివాద ధోరణికి గురై వ్యక్తిపూజకు పాల్పడటం.

11. చిత్రలేఖనం, ఫొటోలు తీయడం (ఇతరుల జ్ఞాపకార్థం)

**తవస్సుల్:-** అంటే దేవుని సాన్నిహిత్యం పొందడం, దీనినే వసీలా అంటారు. వసీలా రెండు రకాలు తవస్సులె మష్రూ (ధర్మబద్ధమైనవసీలా). ఇది అనేక రకాలు.

1. దేవుని పేర్లు, గుణాల ద్వారా వసీలా పొందడం.
2. సదాచరణల ద్వారా దైవసాన్నిహిత్యాన్ని పొందడం.
3. ఏకదైవారాధన ద్వారా వసీలా పొందడం.
4. అల్లాహ్ సన్నిధిలో వినయంగా తన బలహీనతలను వ్యక్తం చేయడం ద్వారా దైవసాన్నిహిత్యాన్ని పొందటం.
5. పుణ్యాత్ముల (బతికిఉన్నవారి) (దుఅ)ల ద్వారా వసీలా పొందడం.
6. దేవుని సన్నిధిలో తనపాపాలను అంగీకరించడం ద్వారా దైవసాన్నిహిత్యాన్ని పొందడం.

**తవస్సులె మమ్నూ (నిషిద్ధమైన వసీలా):** ఇది కూడా అనేక రకాలు

1. మృతులను దుఆ చేయమని, సిఫారుసు చేయమని కోరడం. ఇది షిర్క్ అక్బర్‌గా పరిగణించబడుతుంది.
2. ప్రవక్త ముహమ్మద్ (స) గొప్ప స్థానం ద్వారా లేదా ఇతరుల గొప్ప స్థానం ద్వారా దేవుని సాన్నిహిత్యం పొందాలనుకోవటం.
3. సృష్టితాలను మధ్య వర్తులుగా భావించటం.



**సున్నత్ :-** ప్రవక్త (స) సాంప్రదాయాన్ని లేదా విధానాన్ని 'సున్నత్' అంటారు. ఇవి మూడురకాలు దైవ ప్రవక్త (స) పలుకు, ఆచరణ, ధృవీకరణ.

**బిద్అత్ :-** షరీఅత్ పరంగా ఎలాంటి ఆధారాలు గానీ, ఆదేశాలు గానీ లేకుండా పుణ్యఫలాపేక్షతో చేసే ప్రతిపని బిద్అత్ అనబడుతుంది. ఇది మహాపాపం. ఇస్లాంతో దీనికి ఎంత మాత్రం సంబంధం లేదు. ఇస్లాం దీన్ని కఠినంగా నిషేధించింది.

**తఖ్లీద్ :-** ఇస్లాం ఆదశాలకు, ప్రవక్త (స) సాంప్రదాయాలకు ఎలాంటి సంబంధంలేని దురాచారాలను అనుసరించుట.

**తహ్రీఫ్ :-** అంటే మార్పులు చేర్పులు చేయడం. ఇది రెండు రకాలుగా జరుగుతుంది. **తహ్రీఫె లఫ్జీ :** పదాలలో మార్పులు చేయడం. తహ్రీఫె మానవి: అంటే పదాల బాహ్యార్థాన్ని మార్చడం. ఉదాహరణకు దేవుని గుణమైన ఆగ్రహాన్ని, ప్రతీకారంగా మార్చడం. చేతికి బదులుగా అనుగ్రహం, బలం మొదలైన అర్థాలతో మార్చడం.

**తాతీల్ :-** అల్లాహ్ గుణగణాలన్నింటిని లేదా వాటిలో కొన్నింటిని అల్లాహ్‌కు సంబంధం లేకుండా చేయడం లేదా అర్థరహితంగా చేయడం.

**తక్‌యీఫ్ :-** అంటే దేవుని గుణాలను వర్ణించడం. ఉదాహరణకు దేవుడు ఈ విధంగా భూమికి సమీపంగా ఉన్న అకాశంలో అవతరిస్తాడని వర్ణించి చెప్పడం.

**తమ్‌సీల్ :-** దేవుడు ఫలానా విధంగా ఉంటాడని ఉదాహరణలు ఉపమానాలు ఇచ్చి వర్ణించడం.

**తష్బీహ్ :-** దేవుని గుణగణాలను ఇతరులతో పోల్చడం.

---

ఈ చిరు కృషిలో దొర్లిన తప్పులను, లోపాలను దయచేసి ఎత్తి చూపాలని
పాఠకులందరినీ అభ్యర్థిస్తున్నాము. మీ సలహాలు, సూచనలను
ఎల్లప్పుడూ ఆశిస్తూ ఉంటాము.

---

మా సందేశంతో ఏకీభవించే వారంతా దయచేసి సహాయ సహకారాలు
అందించాలని కోరుతున్నాము.